

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 98 | ది.20-6-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏపీలో భారీగా ఐఏఎస్ ల బదిలీలు

**అమరావతి,జూన్ 19 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ లో భారీగా ఐఏఎస్ లు బదిలీ అయ్యారు. పురపాలకశాఖ, ఎక్సైజ్, పాఠశాల విద్యా శాఖ ప్రధాన కార్యదర్శులు శ్రీలక్ష్మి, రజత్ భార్గవ, ప్రవీణ్ ప్రకాశ్ లను ప్రభుత్వం జీఏడీకి అటాచ్ చేసింది. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా శశిభూషణ్ కుమార్ లను నియమించింది.అదే విధంగా వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా కోన శశిధర్, ఉద్యాన, మత్స్య, సహకార కార్యదర్శిగా అహ్మద్ బాబు, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ సింఘాల్, సివిల్ సప్లై కమిషనర్ గా సిద్దార్థ్ జైన్, సి .ఆర్.డి. ఏ.కమిషనర్ గా కాటమనేని భాస్కర్, కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ ద్వివేదీ,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్ లు నియమితులైనారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అభినందన వెల్లువ

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్

- విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు, అధికారులతో సందడి
- రెండు ఫైళ్లు మీద సంతకాలు చేసిన పవన్ కళ్యాణ్
- పవన్ కళ్యాణ్ కి మంత్రులు, నాయకులు, అధికారుల శుభాకాంక్షలు



**విజయవాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, గ్రామీణ రక్షిత మంచినీటి పథకం, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా కొణిదల పవన్ కళ్యాణ్ బుధవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పార్టీ కార్యాలయం నుంచి నేరుగా క్యాంపు కార్యాలయానికి చేరుకోగా అక్కడ వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు, పార్టీ నాయకులు ఆయన వెంటరాగా కార్యాలయంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి పండితుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం ఉదయం 10.30 నిమిషాలకు బాధ్యతలు స్వీకరిస్తూ సంతకం చేశారు. అనంతరం ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసే ఫైల్ మీద తొలి సంతకం చేశారు. రెండో సంతకం- గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణం కోసం చేశారు. పి.ఆర్. అండ్ ఆర్.డి. ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కన్నబాబు, అటవీ శాఖ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి, పవన్ కళ్యాణ్ సోదరులు నాగబాబు ఆయన వెంట ఉన్నారు.

**శుభాకాంక్షల వెల్లువ..** బాధ్యతలు తీసుకున్న అనంతరం పవన్ కళ్యాణ్ కి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు అందచేశారు. పార్టీ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, లోకం మాధవి, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్, ఆరణి శ్రీనివాసులు, మండలి బుద్ధప్రసాద్, అరవ శ్రీధర్, పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, మాజీ మంత్రి, జనసేన నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు, పార్టీ జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర నాయకులు, వివిధ సంఘాల నాయకులు, శాఖల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు అందచేశారు.

**ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష..** ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయంలో శాఖాపరమైన విధుల్లో నిమగ్నమయ్యారు. తొలుత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సమీక్షలు నిర్వహించారు.

# గుడిసె వాసులకు న్యాయం చేస్తాం

### సి.పి.ఐ.నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ....




**హైదరాబాద్,జూన్ 19 (వార్తాప్రభ) :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో భూదాన భూమిలో 8వేల గుడిసెలు వేసుకున్న వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలోని బృందం కలిసింది.అందులో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి ఉన్నారు. సంవత్సరం ఆరు నెలలుగా ఎండ వాన అని లెక్క చేయకుండా చిన్నపిల్లలతో నిరుపేద ప్రజలు అక్కడ జీవిస్తున్నారని, ఆ గుడిసెల్లో నివసించే ప్రజలందరూ చిన్న మధ్య తరగతి వర్గాలకు చెందినటువంటి ప్రజలని తెలిపారు. దాదాపు 400 మంది విద్యార్థులు అక్కడినుంచే స్కూల్స్కు వెళ్తున్నారన్నారు. భూదాన భూమి పేదలకే చెందే విధంగా చూడాలని, మౌలిక సదుపాయాలైన కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రెవిన్యూ పోలీస్ అధికారులు కుమ్మక్కయి 13-06-2024 గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారని సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి గుడిసె వాసులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సిపిఐ నాయకులు తెలిపారు.

# ప్రకృతి జగన్ ను శపించింది - మంత్రి నిమ్మల

**పాలకొల్లు,జూన్ 19 (వార్తాప్రభ) :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఇరిగేషన్, డ్రైనేజీ, కన్జర్వెన్సీ శాఖల పనితీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ఉద్యోగులతో ప్రస్తుత వర్షాకాలంలో వ్యవసాయం ముంపు బారిన పడకుండా పంట కాలవలు, మురుగు డ్రైన్లలో తూడు,గుర్రపు డెక్క తొలగింపు వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదావరి పరివాహక గ్రామాల్లో బలహీనంగా ఉన్న ఏటిగట్టు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. మొగల్తూరు మురుగు కాల్వలో దట్టంగా అల్లుకుపోయిన గుర్రపు డెక్క ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు.జగన్ కు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలనే అధికార దాహం తప్ప అన్నదాతకు సేవ చేయాలనే ధ్యాసే లేదన్నారు. వర్షాకాలంలో వ్యవసాయం ముంపు బారిన పడకుండా పంట కాలవలు మురుగు డ్రైయిన్ లలో గుర్రపు డెక్క, తూడు పనులపై ముందు చూపు లేదు అన్నదాతను నిర్లక్ష్యం, దగా చేసినందు వల్లే జగన్ ను ప్రకృతి శపించిందన్నారు.

# గత ప్రభుత్వం లో 20.6లక్షల గృహాలు మంజూరైతే, 6.8లక్షల ఇళ్ళనే పూర్తి చేశారు

- 13.8 లక్షల ఇళ్ళను పూర్తి చేయలేకపోయారు...5లక్షల ఇళ్ళు పనులే మొదలుకాలేదు
- గృహ నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పేదలకు తీరని నష్టం చేసింది
- 2014-19లో యూనిట్ విలువ రూ.2.5లక్షలుంటే దాన్నిరూ.1.80 ల.కు తగ్గించారు
- దారితప్పిన గృహనిర్మాణ వ్యవస్థను గాడిలోపెట్టి సకాలంలో ఇళ్ళు నిర్మించి ఇస్తాం
- జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తాం
- రాష్ట్ర గృహనిర్మాణ,సమచార శాఖ మంత్రి కె.పార్థసారధి



**వెలగపూడి,జూన్ 19 (వార్తాప్రభ) :** గృహ నిర్మాణ పథకాల విషయంలో అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం పేదలకు తీరని నష్టం కలిగించిందని అంతేగాక 2019-2024 కాలంలో రాష్ట్రానికి 20 లక్షల 60 వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు కె.పార్ధసారిది అన్నారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం 2019-204 కాలంలో రాష్ట్రానికి 20లక్షల 60వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని 13.8 లక్షల ఇళ్ళను పూర్తి చేయలేదని వాటిలో సుమారు 5లక్షల ఇళ్ళ నిర్మాణం అసలు మొదలే కాలేదని అన్నారు.పేదల గృహ నిర్మాణం విషయంలో అస్తవ్యస్థ విధానాలతో పేదలకు తీరని నష్టం కలిగించిందని చెప్పారు.2014-19 కాలంలో గృహం యూనిట్ విలువ 2లక్షల 50వేల రూ.లుగా ఉండగా దానిని గత ప్రభుత్వం లక్షా 80వేల రూ.లకు తగ్గించిందని గుర్తు చేశారు. ఎస్సి,ఎస్టిలకు యూనిట్ విలువ 2లక్షల రూ.లకు అదనంగా మరో లక్ష రూ.లు సహాయం కలిపి 3లక్షల రూ.లు వరకూ సాయం అందేదని కాని గత ప్రభుత్వం యూనిట్ విలువను తగ్గించడంతో లబ్దిదారులు చాలా వరకూ నష్ట పోవడమేగాక గృహ నిర్మాణ పథకాలు కుంటుపడ్డాయని మంత్రి పార్ధసారథి స్పష్టం చేశారు. దేశంలో గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణం విషయంలో 45 లక్షల గృహాలను నిర్మించి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలవగా 37 లక్షల ఇళ్ళు నిర్మించి మధ్యప్రదేశ్ ద్వితీయ స్థానంలోను,33లక్షలతో బీహార్ తృతీయ స్థానంలోను,31 లక్షల ఇళ్ళు నిర్మించి ఉత్తరప్రదేశ్ నాల్గవ స్థానంలోను నిలిచిందని గృహ నిర్మాణ,సమాచారశాఖ మంత్రి కె.పార్ధసారధి పేర్కొన్నారు. 2014-19లో చంద్రబాబు సియంగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సుమారు 4.43 గృహాలను నిర్మిస్తే వాటికి చెల్లించాల్సిన 933 కోట్ల రూ.ల బిల్లులను గత ప్రభుత్వం చెల్లించ లేదని మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(అర్బన్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 18వేల 173 కోట్ల రూ.లను ఇస్తే వాటిలో 2వేల 913 కోట్ల రూ.లను గత రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుందని అంతేగాక రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన 1306 కోట్లను ఇవ్వలేదని మొత్తం కలిపి 4వేల 219 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయక పోవడంతో 7శాతం పెనాల్టీ కింద 28 కోట్ల రూ.లు కేంద్రానికి చెల్లించాల్సి వచ్చిందని చెప్పారు.అదే విధంగా పియం ఆవాస్ యోజన(గ్రామీణ్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 1018 కోట్ల రూ.లు ఇవ్వగా వాటిలో రూ.270 కోట్లను గత ప్రభుత్వం వాడేసుకోవంతో పాటు రాష్ట్ర వాటాగా చెల్లించాల్సిన రూ.269 కోట్లను ఇవ్వలేదని వెరసి 539 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయాల్సి ఉందన్నారు.గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణ పథకాలకు కేంద్రం నుండే అధిక నిధులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం నిధులు చాలా నామ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలకు అనువుగాని స్థలాలను అనగా స్మశాన వాటికలు, చెరువులు,కొండవాలు వంటి ప్రదేశాలను సేకరించి కోట్లాది రూ.లను దుర్వినియోగం చేయడం జరిగిందని 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరణ చేశారా లేదా అనేది విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం 11వేల 782 లే అవుట్లలో గృహ నిర్మాణాలు చేపట్టగా వాటికి ప్రాధమికంగా కావాల్సిన కనీస సౌకర్యాలైన లెవెలింగ్,గ్రావెల్ రోడ్లు,నీటి సరఫరాకు కేవలం 7500 లే అవుట్లలో 897 కోట్లతో పనులు చేపట్టగా రూ.246 కోట్ల బిల్లులు మాత్రమే చెల్లించారని మిగతా పనులు పూర్తి కాలేదని అన్నారు.ఇలాంటి లోపభూయిష్ట ప్రణాళిక వల్ల 11వేల 782 లేఅవుట్లలో చేపట్టిన 12లక్షల ఇళ్ళకు గాను కేవలం 2.07 లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగారని మంత్రి పార్ధసారధి చెప్పారు.అంతేగాక ఇళ్ళు పూర్తయిన ఒక్క లేఅవుట్లోను సిమ్మెంట్ కాంక్రీట్ రోడ్లు, మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయలేదని దానివల్ల కష్టపడి ఇళ్ళు నిర్మించుకున్న లబ్దిదారులకు ఆయా ఇళ్ళలో నివసించే భాగ్యం కలగలేదని పేర్కొన్నారు.గృహ నిర్మాణ కాలనీలు, లేఅవుట్లలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఉపాధి హామీ,అమృత్ పథకాల నిధుల అనుసంధానంతో పనులు పూర్తి చేస్తామని మంత్రి పార్ధసారధి తెలిపారు. అయితే ఆగృహాలను షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించడంతో అవి ఐదేళ్ళయిన చెక్కు చెదరకుండా ఉన్నాయని మిగతా పనులు పూర్తి చేసి వాటిని త్వరిత గతిన లబ్దిదారులకు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**జర్నలిస్టుల ఇళ్ళ పంపిణీ ప్రక్రియను వేగవంతం చేస్తాం : మంత్రి పార్ధసారధి..** రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు అందించే ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో ఇళ్ళ స్థలాలు అందించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ,సమచార శాఖ మంత్రి కె.పార్ధసారధి హామీ ఇచ్చారు.

# మైలవరం మండలంలో ఆగని మట్టి మాఫియా

### అడ్డుకునేందుకు వచ్చిన అధికారుల కు బెదిరింపులు

- చర్యలు తీసుకునేందుకు వెనకాడుతున్న రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు
- అదుపులోకి తీసుకున్న జెసిబి, ట్రాక్టర్ల ను ఎలాంటి ఫైన్లు లేకుండానే వదిలేస్తున్న అధికారులు
- స్పందించని రెవిన్యూ,ఇరిగేషన్ జిల్లా ఉన్నతాధికారులు
- అక్రమార్కుల నుంచి పొందుగల ఎర్ర చెరువు ను కాపాడాలంటున్న గ్రామస్తు లు




పొందుగల ఎర్ర చెరువులో.....



చంద్రాల చెరువు లో.....




పొందుగల ఎర్ర చెరువు నుంచి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు

**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం లో మట్టి మాఫియా ఆగటంలేదు. అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవడం లో రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు వెనకడుగు వేస్తున్నారు.రెవెన్యూ శాఖ గ్రామస్థాయి అధికారులు ధైర్యం చేసి మట్టి మాఫియాను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ స్థానిక అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడో లేక వారి పైఅధికారుల ఇచ్చే లాలూచి ఆదేశాలతో అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న అక్రమార్కుల జెసిబి, ట్రాక్టర్లను పట్టుకొని కూడా సీజ్ చేయకుండా వదిలేస్తున్నారు.దీంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండిపడుతుంది.నూతన ప్రభుత్వం ఏర్పడి నిండా 10 రోజులైనా కాలేదు.... అప్పుడే కొందరు మట్టి మాఫియాకు తెర లేపారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాలలోకెలితే.........**

**మైలవరం,జూన్ 19 (వార్తాప్రభ) :** మండలంలోని పొందుగల ఎర్ర చెరువు, చంద్రాల ఊట చెరువు లో బుధవారం అక్రమ మట్టి తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి.ఎలాంటి అనుమతులు లేకుండా ఈ ఇరిగేషన్ చెరువుల నుంచి వందల క్యూబిక్ మీటర్ల మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.మైలవరం పట్టణం లో రాజకీయ నాయకులుగా చలామణి అవుతున్న కొందరు నాయకుల అండ దండలతో ది....ప్ ఎర్ర చెరువులో, అలాగే చంద్రాలలో అధికార పార్టీ నాయకుడు ఊట చెరువు మట్టిని బొక్కేస్తున్నారు.పొందుగుల గ్రామ శివారులోని ఎర్ర చెరువు లో ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు యధేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఆ గ్రామ రెవిన్యూ అధికారి అక్రమ మట్టి రవాణా ను అడ్డుకునే ప్రయత్నం చేశారు.అయినా ఆ అధికారి మాట ఖాతారు చేయకుండా అక్రమార్కులు ఎర్ర చెరువు ను తోడేస్తున్నారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణం కలిగిన పొందుగల ఎర్ర చెరువు నుంచి పగలు, రాత్రి అని తేడా లేకుండా ఏదో ఒక సమయంలో మట్టిని మైలవరం పట్టణ పరిసర ప్రాంతాలలోని ప్రైవేటు అంతస్తు భవనాలకు,ఖాళీగా ఉన్న ప్రైవేటు స్థలాలకు,వెంచర్లకు తరలించి అక్రమార్కులు పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు.ఎర్ర చెరువు లో అనుమతులు లేకుండా మట్టి తోలకాలు జరుగుతున్నాయని తెలిసినా ఇరిగేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.మరోవైపు చంద్రాల ఊట చెరువు లో బుధవారం ఉదయం అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతు న్నాయని తెలిసి ఆ గ్రామ రెవెన్యూ అధికారి,ఇరిగేషన్ ఏఈ లు అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్నారు.మట్టి అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో వీరికి ఆ గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి నుంచి బెదిరింపులు కూడా వచ్చాయని సమాచారం.వారి పైఅధికా రి సర్ధి చెప్పడంతో సీజ్ చేయాల్సిన వాహనాలను అధికారులు వదిలేశారు. ఇలా ఎవరికివారు ఇష్టాను సారంగా చెరువు లను కొల్లగొడుతుండటంతో చెరువులు ప్రమాదకరంగా మారుతున్నా యని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తు న్నారు.అక్రమార్కులు ట్రక్ మట్టిని అవసరాన్ని బట్టి రూ.600 ల నుంచి రూ.800 ల వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధి కారులు స్పందించి పొందుగల ఎర్ర చెరువు మరియు చంద్రాల ఊట చెరువులలో జరుగుతున్న మట్టి మాఫియాను అరికట్టాలని ఆయా గ్రామ ల ప్రజలు కోరుతున్నారు.



చంద్రాలచెరువు నుంచి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్

# 40 బ్రాంచ్ లు,4000 కోట్ల లాభంతో ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ ప్రగతి





**కూకట్ పల్లి, జూన్ 19 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి లోని ఏ.టీ.సీ హొటల్ లో బుధవారం, ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఖాతాదారుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ రంగరాజు, వైస్ చైర్మన్ వై.సి.ఆర్ మూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. సుబ్బయ్య, డైరెక్టర్లు కోటేశ్వరరావు, సోమలింగం గౌడ్, ప్రభాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, దేశంలోనే పేరుగాంచిన 10 సొసైటీలలో మన సిటిజన్ కోపరేటివ్ సొసైటీ ఒకటి అని, ఖాతాదారులందరి సహకారంతో ఇంతటి అభివృద్ధి సాధించడం జరిగిందని అన్నారు. ఐదు రాష్ట్రాలలో 40 బ్రాంచ్ లతో సొసైటీ పనిచేస్తూ, 4000 కోట్ల లాభాలతో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. భవిష్యత్తులో మరింత అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి తమ సిబ్బంది ఎంతో కృషితో పనిచేస్తున్నారని సొసైటీ చైర్మన్ రంగ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట, కూకట్పల్లి, మియాపూర్, కెపి హెచ్ బి కాలనీ, భరత్ నగర్, ఎస్ ఆర్ నగర్ బ్రాంచ్ ల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**గురువారము 20-6-2024**

1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**గురువారము, జూన్ 20, 2024**

రాహుకాలం - 13:57 నుండి 15:35 వరకు
యమగండం - 05:43 నుండి 07:22 వరకు
అమృత ఘడియలు - 07:26 నుండి 09:05 వరకు
దుర్ముహూర్తం - 09:54 నుండి 10:46 వరకు
తిథి - త్రయోదశి 07:50 వరకు
నక్షత్రం - అనూరాధ 18:09 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు : 9347993188
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అనేక రంగాల్లో కష్టాలొస్తాయి. అయితే మీ-రు భయపడాల్సిన అవసరం లేదు. మీ ముందు చాలా బాధ్యతలు ఉంటాయి. వాటిని మీరు ధైర్యంగా నెరవేర్చాలి. ఈరోజు మీ పని స్వయంచాలకంగా పూర్తవుతుంది. మీ పెండింగ్ డబ్బును కూడా పొందొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలనుకుంటే, దానికి సమయం అనుకూలంగా ఉండకపోవచ్చు.మరోవైపు మీ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారు. ఈరోజు మీ కుటుంబంతో సాయంత్రం సరదాగా గడుపుతారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పిల్లల నుంచి కొన్ని శుభవార్తలు వింటారు. ఈ కారణంగా మీ మనోబలం పెరుగుతుంది. ఈరోజు మీరు ఎవరికైనా డబ్బు అప్పుగా ఇచ్చినట్లయితే, దానిని ఈరోజే తిరిగి పొందొచ్చు. ఇది మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీ కుటుంబ సభ్యులందరూ బిజీగా కనిపిస్తారు. ఈరోజు మీరు శుభ కార్యాలు చేయడంలో మీ ఆసక్తిని ప్రదర్శిస్తారు. మీరు తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తులో మీకు ప్రయోజనకరంగా ఉంటాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఎవరితోనైనా పాత వివాదాలు ఉంటే అవి ఈరోజుతో ముగుస్తాయి. మీ మనసులో సంతోషంగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామికి బహుమతిని కొనుగోలు చేయొచ్చు. కొత్త గుర్తింపు పొందడం వల్ల ఈరోజు మీ స్నేహితుల సంఖ్య పెరుగుతుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పెద్దలకు సేవ చేయడంలో, శుభకార్యాలలో డబ్బు ఖర్చు చేస్తారు. ఇది మీకు ఆనందాన్ని ఇస్తుంది. మీ జీవిత భాగస్వామి మీతో ఏదైనా విషయంలో కోపంగా ఉన్నట్లయితే, వారిని అన్ని విషయాల్లో మాట్లాడి ప్రశాంతంగా ఒప్పించేందుకు ప్రయత్నించాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా బిజీగా ఉంటుంది. మీ డబ్బు కూడా ఈరోజు ఎక్కువగా ఖర్చు చేయబడుతుంది. ఇది మీకు కీర్తిని తెస్తుంది. మీ కుటుంబంలో కొంత ప్రతికూలంగా ఉంటుంది. సాయంత్రానికి కొంత ఉపశమనం కలుగుతుంది. ఇది మీ మనస్సును సంతోషంగా ఉంచుతుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అనేక సవాళ్లు ఏర్పడతాయి. కొన్ని ము-ఖ్యమైన ఏర్పాట్లు, ఒప్పందాలు మీకు అనుకూలంగా ఉండొచ్చు. స్నేహితులను కలుసుకున్న తర్వాత మీరు ఈరోజు మంచి సమయాన్ని గడుపుతారు. ఈరోజు మీ కుటుంబంలో ఆనందం, శాంతి ఉంటుంది.


**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా విషయాల్లో ప్రత్యేకంగా ఉంటుంది. మీరు ప్రతి విషయంలోనూ విజయాన్ని రుచి చూస్తారు. ఇది మీ మనస్సును సంతోషంగా ఉంచుతుంది. మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి మీరు చేసే ఏ ప్రయత్నాల్లోనైనా మీరు విజయం సాధిస్తారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో అదృష్టం కలిసొస్తుంది. ఒక వైపు, మీ డబ్బు చిక్కుకుపోవచ్చు. మరోవైపు, మీ వ్యాపారం కూడా ఈరోజు మీకు మంచి లాభాలను ఇస్తుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు మీ సోదరులు, పొరుగువారితో మీకు ఏదైనా వివాదం ఉంటే, అది ఈరోజుతో ముగుస్తుంది. మీరు ఈరోజు వ్యాపారంలో వృద్ధురాలి ఆశీస్సులు పొందినట్లయితే, మీరు పురోగతికి ప్రత్యేక అవకాశాలు పొందుతారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరంగా బలంగా ఉంటుంది. మీకు కొత్త ఆదాయ వనరులు పెరుగుతాయి. ఈరోజు మీ వ్యాపారంలో ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు అపారమైన లాభాలను పొందుతారు.

# సీనియర్ జర్నలిస్టు అజయ్ నటించిన "సింహాధ్వని" చిత్రం జూన్ 21 వ తేదీన ప్రపంచమంతా విడుదల.



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** శ్రీ లక్ష్మీభవాని మూవీస్ పతకం పై బలగం సోమలింగాచారి సమర్పించు ' సింహాధ్వని ' చిత్రం జూన్ 21న ప్రపంచమంతా విడుదలవు తోందని చిత్ర దర్శకుడు ఎస్. ఎస్. స్వామి తెలిపారు. ఈ సందర్బంగా స్వామి మాట్లాడుతూ నేటి యువత గంజాయి, మత్తు మందులకు అలవాటు పడి చెడు సావాసాలతో దొంగతనాలు, దోపిడీలు, మానభంగాలు విచ్చలవిడి తనంగా తయారైన యువతను సన్మార్గంలో నడిపించేందుకు హీరో చేసిన సహసమే సింహాధ్వని కథా సారాంశం అన్నారు. హీరోగా వశిష్ఠ, హీరోయిన్లు గా పావని, త్రివేణి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గా అజయ్ నారగాని, విలన్ గా పందిరి కృష్ణ,శ్రీనివాస్, సైదావల్లి, శ్రీనివాస్, కరీముల్లా, రాంబాబు కానూరు ప్రసాద్, తదితరు లు నటించారని నిర్మాత మణికంఠ తెలిపారు. కెమెరా వడ్డి వెంకటేష్, పేరేచర్ల సురేష్, ఎడిటర్ దాసరి రవి కుమార్, సంగీతం ఎం. రవికుమార్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఎస్. ఎస్. స్వామి.

# శాంతి భద్రతలకు సహకరించాలి

● ఎస్పీని కోరిన ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు,జూన్ 19 (వార్తాప్రభ) :** ప్రత్తిపాడు నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సతీష్ ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతలకు సహకరించాలని, మహిళల రక్షణకు,చదువుకొనే ఆడపిల్లలకి భద్రత, యువత మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఎస్పీని కోరారు.

# మంత్రి సుభాష్ కు డా.మల్లాడి శుభాకాంక్షలు



**రామచంద్రాపురం,జూన్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు కాకినాడ పార్లమెంట్ ఎలక్షన్ కమిటీ సభ్యులు డా.మల్లాడి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల పట్ల అత్యంత ప్రేమ గౌరవం కలిగిన సుభాష్ నాకు చిరకాలంగా సోదర సమానులని, నిరంతరం ప్రజల్లో ఉంటూ బిసిల సమస్యల పట్ల ఆయన పోరాట పటిమకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా విజయం సాధించడమే కావడమే కాకుండా రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కడం నిజంగా శుభ పరిణామం అని మల్లాడి రాజేంద్ర తెలిపారు .ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జి బస్వాని నాగబాబు, 16వ వార్డు డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జి వరిపిల్లి ప్రసాద్, తెదేపా బీసీ నాయకులు నురుకుర్తి సాయి, సంగానీ బాల మహేశ్వరరావు, వీరెల్లి ఏసు, మామిడి కుదురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి కలెక్టరును కోరిన ఎమ్మెల్యే సత్యప్రభ




**కాకినాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** ప్రత్తిపాడు నియోజవర్గం అభివృద్ధికి సహకరించాలని కాకినాడ జిల్లా కలెక్టరు జె.నివాస్ ను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు.బుధవారం ఆమె కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్ ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గములో ప్రజా సమస్యలు పరిష్కారానికి , నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# దావోజీపాలెంలో పంపిణీకి సిద్ధమైన మొక్కలు

● హాజరుకానున్న కాగిత కష్టప్రసాద్





**పెడన,జూన్ 19 (వార్తాప్రభ) :** ఈ నెల 29,30 తారీఖుల్లో అమలేశ్వరి యువశక్తి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా పెడన మండలం దావోజీపాలెం గ్రామం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యువశక్తి ప్రతినిధి అంకెం మురళీధర్ తెలిపారు. గ్రామంలోని రోడ్డుకి ఇరు వైపులా ఊరిలోని ఖాళీ స్థలాల్లోఅమ్మ పాలెంచెరువు పెద్ద చెరువు గట్లమీద మొక్క లు నాటే కార్యక్రమం జరుపనున్నట్లు తెలిపారు. సుమారు పది అడుగుల ఎత్తు ఉండే రావి వేప కదంబ నేరేడు మామిడి చెట్లు గ్రామస్థుల తాత ముత్తాతల పేరు మీద నాటటం జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న అమ్మవారి సంబరాల సమయానికి ఊరంతా పచ్చగా చల్లగా ఉండాలనే కోరిక నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు తెలిపారు. దావోజీపాలెంలో ప్రతి ఇంటికీ ఒక మేలిమి జాతి బంగినపల్లి పెద్ద రసాలు మామిడి చెట్లు ఉచితంగా ఇవ్వడం నాటడం జరుగుతుంది. ఇవి రెండు సంవత్సరాల లోపే కాపుకు వస్తాయని అన్నారు.రాబోయే రోజుల్లో దావోజీపాలెంలో ఎవరూ మామిడి పళ్ళు పచ్చడి మామిడి కాయలు డబ్బు పెట్టి కొనవలసిన అవసరం లేకుండా లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కావలసిన వారు ఆలయం వద్ద తమ పేర్లు నమోదు చూసుకోవాలని తెలిపారు. మన గుడి మన ఊరు మనమందరం ఉక్కటే అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా మురళీధర్ రావు వివరించారు. మొక్కలు పంపిణీ కార్యక్రమానికి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు

# అంగన్వాడీ విద్యార్ధులకు గ్రాడ్యుయేషన్



**కాకినాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** అంగన్వాడీ పాఠశాల నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరే విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కాకినాడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు దుమ్ములపేట సెక్టార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ కాకినాడ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కొండా ప్రవీణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు గీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని అదేవిధంగా పూర్తి నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారన్నారు. ఐసిడిఎస్ ద్వారా తల్లులకు శిశువులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంగన్వాడీ పాఠశాలలో విద్యార్థులకు నేర్పించిన సృజనాత్మకతను ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ జ్యోతి దుమ్ములపేట సెక్టార్ సూపర్వైజర్ దయామణి అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర ను కలిసి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం తరపున అభినందనలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ యాదవ్ మరియు సంఘ నాయకులు**
**-విజయవాడ,జూన్ 19 (వార్తాప్రభ) :**

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించిన ఆర్యవైశ్య సంఘం



**జగ్గంపేట,జూన్ 19 (వార్తాప్రభ) :** రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గండేపల్లి మండల మల్లేపల్లి ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా అధ్యక్షులు గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 52,676 ఓట్ల మెజార్టీతో గెలిచిన మన అభిమాన నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రంధి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నెహ్రూ, నవీన్ సారాజ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేద ప్రజలకు సంక్షేమం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిన ధ్యేయంగా ఐదు సంవత్సరాలు మన నాయకులు పనిచేస్తారని సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త వీర్రాజు,గండేపల్లి ఆర్యవైశ్య అధ్యక్షులు వాకచర్ల విష్ణుమూర్తి, గ్రంధి నాగబాబు,గ్రంధి సత్తిబాబు, చెక్కా గంగరాజు , బత్తుల నానాజీ, గొల్లపూడి సాయి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ వాకచర్ల నాగేశ్వరరావు,గండేపల్లి మండల ఉపాధ్యక్షులు మండవిల్లి సుబ్బారావు,సెక్రటరీ బెజగం కోటి, ట్రెజరర్ మామిడిపాక వెంకటరత్నం , మాతంశెట్టి సురేష్,అధిక సంఖ్యలో ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ లేళ్లగరువు లో సంబరాలు



**పెడన,జూన్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో కృష్ణా జిల్లా గూడూరు మండలం లేళ్ళగరువు గ్రామంలో అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామం లో కేక్ కట్ చేశారు. జనసేన టీడీపీ నాయకులు కార్యక్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు గద్దిగొపుల వీర వెంకట నాగాంజనేయులు రాయపురెడ్డి శ్రీనివాసరావు ఆకుల వెంకటేశ్వరరావు నిట్ట పాండురంగరావు రాయపురెడ్డి అనిల్ చల్లా నాగేంద్రరావు పుప్పాల అయ్యప్ప,తోట పోతురాజు పల్ల పోతు సత్యనారాయణ రావి వీరబాబు కొనగాల రవి రాయపురెడ్డి పాల శ్రీను పుప్పాల రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ కు కలెక్టరు అభినందనలు



**అమలాపురం,జూన్ 19 (వార్తాప్రభ) :** డా.బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రాపురం నియోజకవర్గం నుండి తొలిసారిగా శాసనసభ్యులుగా ఎన్నికై, రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ ,వైద్య బీమా సేవల శాఖ మంత్రిగా నియమితులైన వాసంశెట్టి సుభాష్ ను అమలాపురంలోని ఆయన నివాసంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛా న్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో వాసంశెట్టి సుభాష్ కార్మిక, కర్మాగార, బాయిలర్స్,వైద్య బీమా సేవల శాఖ మంత్రిగా నియమింపబడ్డారన్నారు.

# పూడికతీతలు తీయించాలని కోరిన రైతులు ,జనసైనికులు

● స్పందించిన ఎమ్మెల్యే పంతం నానాజీ .
● గత ప్రభుత్వ అసమర్ధ పాలనతో నిధులు లేక నిర్లక్ష్యం
● సొంత నిధులతో పూడిక తీతలు తీయించిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జూన్ 19 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ కరప మండలంలోని ఇరిగేషన్,డ్రైనేజీ కాలువలోని గుర్రపుడెక్క, పూడికతీతలును కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తన సొంత ఖర్చులతో పనులు ప్రారంభించారు.రైతులు తొలకరి పంట పండించుకునేందుకు నారుమడులు చేసుకునేందుకు సాగునీరు సక్రమంగా పొలాలకు అందేందుకు కాలవల్లోని గుర్రపు డెక్క, చెత్త పూడిక తీతలు నిర్వహించకుండా రైతాంగాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగించారు. ఈ నేపథ్యంలో బుధవారం పెనుగుదురు, కరప ,గొర్రిపూడి ,పాతర్ల గడ్డ గ్రామ రైతులు ,జనసైనికులు ఎన్ ఏడీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయకపోయినా రైతుల యొక్క ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే స్పందించి అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించినా ఈ శాఖలో నిధులు ఏమీ లేవని తాము చేసేది ఏమీ లేదని వారు తెలపడంతో తనయుడు పంతం సందీప్ ను అధికారులతో వెళ్లి మిషన్ తో తమ ఖర్చులతో పెనుగుదురు కేఎంజి కెనాల్ పాతర్లగడ్డ కర్రవంతెన, గొర్రిపూడి,కరపలో వెంకటప్పయ్య మురికి కాలువలోని గుర్రపు డెక్క పూడికతీతల పనులను పంతం సందీప్ అధికారులుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే నానాజీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరప మండల జనసేన, టీడీపీ, భాజపా నాయకులు,రైతులు,డ్రైనేజీ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**అమలాపురం,జూన్ 19 (వార్తాప్రభ) :** భారత భవిష్యత్ ఆశాజ్యోతి, భావి భారత ప్రధాని,కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ 54వ పుట్టిన రోజు వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గం ఇంచార్జి అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు, పండ్లు అందజేసారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యానికి - నియంతృత్వానికి, సైద్ధాంతిక పోరాటం జరుగుతోందని అన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీను, ముషిణి రామకృష్ణారావు మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు,దార్శనికుడు అయిన దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ నాయకత్వ లక్షణాలు కలిగిన రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి,ఇటు కాంగ్రెస్ పార్టీకి చారిత్రిక అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి మెంబరు యార్లగడ్డ రవీంద్ర జిల్లా మహిళా అధ్యక్షురాలు మహబూబ్ షకిలా, ఏలేశ్వరం రాధాకృష్ణ ,అరిగెల శ్రీరామ్ మూర్తి, ఈతకోట సోమరాజు,అయితాబత్తుల కుమార్ సింగ్,గోసంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి, జూన్ 19(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో యువనేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం రమ్య గ్రౌండ్ లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో యాత్ర చేసి దేశంలో బీజేపిని తలదన్నే విధంగా పార్టీగా ఇండియా కూటమి బలం చేకూర్చిందని, తలుచుకుంటే గతంలోనే ప్రధాని అయ్యేవారని, కానీ ప్రజల ఆశీర్వాదంతో ప్రధాని పీఠంపై ఎప్పటికైనా రాహుల్ గాంధీ కూర్చుంటారని ఆశిస్తూ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బచ్చు రాజు, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, మేకల మైకల్, ఫణి కుమార్, బాబ్జి కుమార్, నల్లికాంత్ చౌదరి, శివ చౌదరి, నాగమల్లేశ్వరరావు,రాజు ముదిరాజ్, నితీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, సోను మహిళా నాయకురాలు బండి సుధ, సంధ్యారాణి, జోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఈటెల రాజేందర్ కు అందజేసిన సాయికుమార్.



**కూకట్ పల్లి, జూన్ 19(వార్తాప్రభ):**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో బుధవారం భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి అనంతరం గురువారం,జూన్ 20 న చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఈటెల రాజేందర్ కి బహుమానంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి కూకట్ పల్లి డివిజన్ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## కూకట్ పల్లి లో ఈటెల రాజేందర్ ను కలిసిన వై.భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 19 (వార్తాప్రభ):**మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిచిన అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం లో పర్యటించిన ఈటెల రాజేందర్. బుధవారం వివేకానంద నగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వరి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వై భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరిన టీఎన్జీవో సంఘం

**వెలగపూడి : జూన్ 19 (వార్తాప్రభ):**ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న తెలంగాణా రాష్ట్రానికి చెందిన ఉద్యోగులు కమల నాథన్ కమిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన 144 మంది ఉద్యోగులను తిరిగి తమ రాష్ట్రా నికి పంప వలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ గత శుక్రవారం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని కోరినందున వెంటనే తమ ఉద్యోగులను తెలంగాణకు పంపించాలని టీఎన్జీవో సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ముఖ్యమంత్రి కార్యదర్శిని బుధవారం అమరావతి లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేసినట్లు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు తెలంగాణా రాష్ట్రం నుంచి అమరావతికి వచ్చిన వాళ్ళు టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ముజీ హుస్సేన్ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం.సత్యనా రాయణ గౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాస రావు,నగర శాఖ అధ్యక్షు లు కట్కూరి శ్రీకాంత్,ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి, ఈ.కొండల్ రెడ్డి కార్యదర్శి చంద్రశేఖర్ (చందు), మహేందర్, ఖాజా, రజనీ తదితరులు ఉన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 131 డివిజన్ గణేష్ నగర్ చెందిన రవికుమార్ కుమార్తె ప్రస్తుతి గత కొన్నిరోజులుగా టర్నర్ సిండ్రోమ్ అనారోగ్యంతో బాధపడుతు నిజాం హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేకపోవటంతో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం 2,10,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరు చేయించి మంజూరి పత్రాలను రవికుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే బౌరంపేట్ కి చెందిన నాగరాజు భార్య సుజాత గత కొన్నిరోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేకపోవటంతో వారికి కూడా 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. ఈ కార్యక్రమంలో బి - బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, గణేష్, నర్సింగ్ రావు, ప్రసన్న కుమార్, నరేష్, అమీర్ అలీ, స్వాతి, శ్రీలత ముదిరాజ్, ఫారీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

■ నా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్



**కుత్బుల్లాపూర్ జోన్ 19 (వార్తాప్రభ) :** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ అభిప్రాయపడ్డారు. ఇటీవల సైబర్ నేరాలు హెచ్చు మీరుతున్నాయని, క్షణాల్లో డబ్బులు మాయమైపోతున్నాయని, అమాయక ప్రజలు పెద్ద మొత్తంలో ఆర్థికంగా నష్టపోతున్నారని గోగులపాటి కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సైబర్ నేరాలను అరికట్టడం అసాధ్యమని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం, జాగ్రత్తలు పాటించడం ద్వారానే సైబర్ నేరాలను నివారించవచ్చని ఆయన అన్నారు.అయితే కొన్ని వ్యాపార సంస్థల్లో ముఖ్యంగా హెూటల్స్, హాస్టల్స్, హాస్పిటల్స్, పబ్స్, రెస్టారెంట్స్ ఎడ్యుకేషనల్ యూనివర్సిటీస్, షాపింగ్ మాల్స్ లాంటి ప్రధాన వ్యాపార కేంద్రాలలో వినియోగదారులను ఆకర్షించేందుకు ఉచిత వైఫై అందజేస్తుంటారని, ఇలాంటి చోట్ల నుండి సైబర్ నేరాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఇలాంటి ఫ్రీ వైఫై జోన్లలో ఒకే పాస్వర్డ్ యూసర్ నేమ్ ను ఎక్కువమంది ఉపయోగించడం వలన ఏ పరికరాన్ని ఎవరు ఉపయోగిస్తున్నారో అని కచ్చితంగా తెలుసుకునే అవకాశం ఉండదని, సైబర్ నేరగాల్లను త్వరితగతిన గుర్తించడానికి అవకాశం ఉండదని కృష్ణమోహన్ తెలిపారు. ఇలాంటి ఫ్రీ వైఫై అందజేసే వ్యాపార సంస్థలు ఐకాన్ వేవ్, ఐకాన్ వైఫై లాంటి బ్యాండ్ విడ్త్ మేనేజ్మెంట్ సేఫ్టీ అప్లికేషన్లను ఉపయోగించినట్టయితే ప్రతి యూజర్కు అతేంటికేషన్, ఆతరైజేషన్, ఎకౌంటబిలిటీ ఉంటుందని, దాని ద్వారా నేరాలు జరిగినప్పుడు వెంటనే గుర్తించే అవకాశం, కాల్ లాగ్స్ స్టోరేజ్ మొదలగు సదుపాయాలు ఉంటాయని, సైబర్ పోలీసులు కూడా సైబర్ నేరగాళ్ళను తొందరగా గుర్తించి పట్టుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అపరిచితుల ఫోన్ కాల్స్ ను ఎత్తకపోవడం, అపరిచితులకు అకౌంట్ వివరాలు చెప్పకపోవడం, సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన లింకుల జోలికి వెళ్లకపోవడం లాంటి జాగ్రత్తలు పాటిస్తే సైబర్ నేరాల భారిన పడకుండా ఉంటామని ఆయన అన్నారు. సైబర్ నేరాలకు నియంత్రించలేకున్నా, వాటిపట్ల ప్రజలను జాగృతం చేసినట్లయితే వాటి బారిన పడకుండా కాపడగలిగిన వారిమౌతామని వెల్లడించారు.

## ఏం.పి.గా భారీ మెజారిటీతో గెలిచిన అనంతరం కూకట్ పల్లి లో పర్యటించిన ఈటెల



**కూకట్ పల్లి,జూన్19(వార్తాప్రభ):**మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజారిటీ తో విజయం సాధించిన ఈటెల రాజేందర్ తన గెలుపు తర్వాత బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా పలువురు ప్రముఖ నాయకులను, వ్యాపారవేత్తలను, పారిశ్రామికవేత్తలను మరియు పార్టీ కార్యకర్తలను కలవడం జరిగింది. ముందుగా కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు సి.ఎచ్ హనుమంత్ ని వారినివాసంలో కలిసి వారి ఆశీస్సులు తీస్కొని అక్కడినుండి ప్రముఖ వ్యాపారవేత్త జనార్ధన్ రావు ఇంట్లో నిర్వహించిన అల్పాహార విందులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు,తదనంతరం డివిజన్ పరిధిలోని మైత్రీనగర్ కాలని అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త జగ్గారావు నివాసానికి వెళ్లి అక్కడ విచ్చేసినటువంటి నాయకులకు, కార్యకర్తలకు , కాలనీ వాసులకు తన విజయానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ఈటెల రాజేందర్ ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశరావు, ఆర్షణపల్లి సూర్యారావు,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా -శాసన సభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాక్ కాలనీ లో గల పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో పెండింగ్ సమస్యలైన పోచమ్మ గుడి దగ్గర 40 మీటర్ల సిసి రోడ్,శ్రీకృష్ణుని గుడి ముందు 80 మీటర్ల సిసి రోడ్, పార్ధు స్ట్రీట్ 80 మీటర్లు,గణేష్ టెంపుల్ దగ్గర 30 మీటర్ల సిసి రోడ్,చర్చి ముందు 30 మీటర్ల సిసి రోడ్,మరియు గల్లీలో 40 మీటర్లు సీసీ రోడ్డు పనులు చేపట్టాలని,అలాగే ఈద్గా నుంచి పోచమ్మ టెంపుల్ వరకు మంజీరా వాటర్ పెద్ద లైను వెయ్యాలని,అలాగే చాలా గల్లీలో కరెంటు పోల్స్ ఉన్నాయి కానీ త్రీఫేస్ కరెంటు కేబుల్స్ లేవు వెంటనే వేయాలని ఎమ్మెల్యే ని కాలనీ వాసులు కోరడం జరిగింది. ఈ సంధర్భంగాఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసులు పైన పేర్కొన్న సమస్యలు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గాంధీ సంబంధిత అధికారుల తో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల ను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా కాలనీ లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని,కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల పనులు త్వరలోనే పూర్తి చేస్తామని,మంచి నీటి పైప్ లైన్ పునరుద్దరిస్తామని ప్రేమ్ నగర్ కాలనీ అభివృద్ధి కి శాయాషెక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు,త్వరలోనే కాలనీ లో పర్యటిస్తామని,నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు స్వచ్ఛమైన,చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సత్యం గౌడ్,మంగలి కృష్ణ,ప్రభాకర్,బాలా చారి,మల్లేష్,శివ,నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపల్ ఎస్ఎఫ్ఐ చింతకింది పెంటేష్ మితిమీరిన ఆగడాలు

**దుండిగల్ జూన్ 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ దుండిగల్




మున్సిపల్ చెందిన ఎస్ఎఫ్ఐ చింతకింది పెంటేష్ తదితరుల దౌర్జన్యాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయని హైదరాబాద్ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ చైర్మన్ ఎత్తరి గోపి ఆరోపించారు. చెత్త సేకరణ చేసే కార్మికులపై ఇష్టానుసారం ఎస్ ఎఫ్ ఐ చింతకింది పెంటేష్ తదితరుల సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నూతనంగా వెలిసిన కాలనీలపై పెత్తనం చేస్తూ పబ్బంగడుపు తున్నారని కూడా పలు విషయాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ మేరకు దుండిగల్ మున్సిపల్ అధికారులకు పలు విషయాలపై ఫిర్యాదులు చేస్తు తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లేఖను సమర్పించారు. అనంతరం కార్యాలయం ఎదురుగా ఆయన మాట్లాడుతూ పలు ఆరోపనలు చేశారు. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీ ఎదురుగా ఉన్న బావర్చి హెూటల్ వెనుక ఉన్న సింహపురి కాలనీ,తదితర కాలనీలో గల చెత్త సేకరణ కార్మికులపై దౌర్జన్యాలకు చింతకింది పెంటేష్ అతని ఆదీనంలో ఉన్న ఎల్లేష్ అనే కార్మికుడిని అడ్డు పెట్టుకొని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని ఎత్తరి గోపి వివరించారు. ఎస్ఎఫ్ఐ పెంటేష్,కార్మికుడు ఎల్లేష్ పై తక్షణం తగు చర్యలు తుసుకుని మా చెత్త సేకరణ కార్మికులను ఆదుకోవాలని ఈ సందర్భంగా గోపి మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**జగద్గిరిగుట్ట జూన్ 19 (వార్తాప్రభ) :** జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లో దాదాపు 29 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యుజిడి, సిసి రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, బిఆర్ఎస్ యువజన నాయకుడు కొలుకుల జైహింద్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వేణు యాదవ్, మాజీ టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, బొగ్గుల సురేష్, పాపులు. గౌడ్, అజాం, సిహెచ్ దాసు, విటల్ ముదిరాజ్, పాపిరెడ్డి. యాదగిరి, బ్రహ్మచారి. మనోజ్, స్థానిక నాయకులు జగన్ ముదిరాజ్, చందు, రాజ్ కుమార్. యాదగిరి, రమేష్, శ్యామ్, వరలక్ష్మి, , చిన్న, దేవేందర్ .సునీత. ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థ సీజ్...

### అనుమతి లేని పాఠశాలలో చేరవద్దు ఎంఈఓ

**వలిగొండ:జూన్ 19(వార్తాప్రభ):**మండల కేంద్రంలోని నూతనంగా



నెలకొల్పుతున్న శ్రీ చైతన్య విద్యా సంస్థకు ఎలాంటి అనుమతులు లేవని విద్యార్థి సంఘాల సమాచారం మేరకు జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక విద్యాధికారి శ్రీధర్ బాబు శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని పాఠశాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ..శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని ఆయన తెలిపారు. విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని మండల విద్యాధికారి సూచించారు. ప్రభుత్వ అనుమతి వచ్చేవరకు ఈ యొక్క పాఠశాలను మూసివేయడం జరుగుతుందని అనుమతి పొందిన తర్వాతనే పాఠశాలను తెరవాలని శ్రీ చైతన్య విద్యా సంస్థ యజమానానికి ఆయన తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనుమతి లేని పాఠశాలను మూసివేయాలని పాఠశాల ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**ఆదిలాబాద్ జూన్ 19 (వార్తాప్రభ):**భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కంది శ్రీనివాస రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత నిత్యాన్నదాన కేంద్రంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు,పేదల మధ్య జరుపుకున్నారు. అన్నదాన కేంద్రంలో హాజరైన పేదలకు అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి స్వయంగా వడ్డించి కేక్ పంపిణీ చేసారు. దీంతో వారంతా హర్షం వ్యక్తం చేసారు. తాను బతికున్నంత వరకు ఉచిత నిత్యాన్న దానం కొన సాగుతుందని కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రతి నిత్యం ఆదిలాబాద్ కు పని మీద వచ్చేవారు,

# ఎడిటోరియల్

## ఏపీలో కీలక ప్రాజెక్టులపై లెక్కలు తేలాయ్..!

ఏపీలో కీలక ప్రాజెక్టుల వ్యవహారం లెక్క తేలిపోయింది. వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఆ రెండు ప్రాజ్క్టులను కూడా.. నిర్మించి తీరుతానంటూ.. చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అయితే.. ఇప్పుడు ఆ ప్రాజెక్టులే సర్కారుకు గుది బండగా మారనున్నాయి. తాజాగా సర్కారు కూడా.. ఈ ప్రాజక్టుల విషయంపై అంతర్మథనం చెందుతోంది. ఆ రెండు ప్రాజెక్టులే.. బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరం, నవ్యాంధ్ర రాజధాని అమరావతి.ఈ రెండు ప్రాజెక్టులు కూడా టీడీపీ కూటమి సర్కారుకు అత్యంత కీలకం. దీనిలోనూ కేంద్రం నుంచి సాయం అందాల్సిన అవసరం ఉంది.పోలవరం విషయానికి వస్తే.. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి. 2014లో రాష్ట్ర విబజన సమయంలో దీనిని కేంద్రమే నిర్మిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు నిర్ణయం చేసి.. విభజన చట్టంలోనూ నమోదు చేశారు. ఇక, ఆ సమయంలో 24 వేల కోట్ల రూపాయలు ఇస్తామని నిర్ణయించారు. కానీ.. పునరావాసం లెక్కలు జోడించకుండా.. మేం ప్రాజెక్టు కడుతున్నాం కాబట్టి.. మీరు పునరావా సం ఖర్చులు భరించాలన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి తడిసి మోపెడైంది. దీంతో ఈ ఖర్చులు భరించలేక.. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం దీనిని కేంద్రానికి ఇచ్చేసింది. ఈ క్రమంలోనే నవయుగ సంస్థకు ఈ ప్రాజెక్టును అప్పగించారు.అయితే.. తర్వాత వచ్చిన వైసీపీ సర్కారు కాంట్రాక్టు సంస్థను పక్కకు తప్పించి. రివర్స్ టెండర్ల పేరుతో 300 కోట్లు ఆదా చేస్తున్న ట్టు ప్రకటించింది. కానీ సకాలంలో పనులు ముందుకు సాగలేదు. కరోనా ఎఫెక్ట్‌తో రెండేళ్లు పనులు నిలిచిపోయాయి. దీంతో నిర్మాణ వ్యయం పెరిగిపోయింది. దీంతో ఇది కాస్తా 42 కోట్లకు చేరింది. అప్పుడు కూడా కేంద్రం నుంచి నిధులు సకాలంలో రాలేదు. దీంతో ఇప్పుడు ఇది 60 వేల కోట్లకు దాదాపు చేరింది. ఇదే విషయాన్ని ప్రస్తుత సీఎం చంద్రబాబు చెప్పారు. ఇది తనకు అర్థం కావడం లేదన్నారు. దీంతో ఈ ప్రాజెక్టు పరిస్థితి ఏంటనేది చర్చగా మారిపోయింది. పైగా వచ్చే ఐదేళ్ల వరకు కూడా పూర్తి కాదని అధికారులు కూడా తేల్చేశారు.ఇక, అమరావతి రాజధాని విషయానికి వస్తే.. దీనికి కూడా వైసీపీ గ్రహణం కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిపోయింది. చంద్రబా బు ఈ ప్రాజెక్టును 2015లో ప్రారంభించారు. అప్పటి నుంచి కొనసాగించి ఉంటే.. గత జగన్ సర్కారులోనే నిర్మాణం పూర్తయిపో యి.. ఏపీకి నవ్య రాజధాని ఏర్పడి ఉండేది. కానీ, కుల, రాజకీయ ముసురులో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. అప్పట్లో 50 వేల కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా వేశారు. కానీ, తాజాగా ఈ ఖర్చు డబుల్ అయిపోయింది. ఇదే విషయాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. మొత్తంగా లక్ష కోట్ల వ్యయం అవుతుందని లెక్కతేల్చారు. సో.. ఇలా ఈ రెండు ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పడం కష్టమనే భావన వ్యక్తమవుతోంది

## స్టూడెంట్స్ విద్య కిట్స్ పంపిణీ

**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)**మండలం చిల్లకల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మరియు ఎం పీయుపి స్కూల్ నందు ఏ ర్పాటు చేసిన స్టూడెంట్స్ విద్య కిట్స్ పంపిణీ



కార్యక్రమంలో ముఖ్య అతి థిగా హాజరైన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం టెన్త్ క్లాసులో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ లో ఫిజిక్స్ టీచర్ గా పని చేస్తున్న జిల్లేపల్లి సుదానంద్ వారి తల్లిదండ్రులు జ్ఞాపకార్థంగా ఇచ్చిన మెమెంటోలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోపమే వ్యాఘ్రము




ప్రమాదమే కోపము
శత్రువు ప్రతిరూపము
అనారోగ్య కారకము
విడిచిపెట్టు శీఘ్రము
కోపతాపాలతోజి
చెడిపోవు బంధాలు
సున్నితమైన మనసులు
అవుతాయోయ్! ముక్కలు
కోపగుణము వ్యాఘ్రము
లేదు అందు క్షేమము
అణచుకో తక్షణము
దొరుకును ఆరోగ్యము
కోపంతో నష్టాలు
తెచ్చిపెట్టు కష్టాలు
మనశ్శాంతి దూరము
గుండె యగును భారము
నియంత్రణే మంచిది
లేకుంటే నాశము
శాంతగుణము గొప్పది
జీవితాన నాకము

**-గద్వాల సోమన్న**
9966414580

## నాణ్యత ప్రమాణాలు సాధించిన ట్రస్ట్ హాస్పిటల్.



**కాకినాడ:జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నేషనల్ అక్రిడియోషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ , హెల్త్ బోర్డు నుండి పూర్తి అక్రిడిటేషన్ సాధించిండం ఆనందదాయకం అని డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ఈ మైలురాయి సాధించడం ద్వారా మరింత అత్యున్నత ప్రమాణాల ఆరోగ్య సంరక్షణను అందించడంలో ట్రస్ట్ హాస్పిటల్ నిబద్ధతతో సేవలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్ రామకృష్ణ తెలిపారు.

## శెట్టూరులో వీధిదీపాల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే, సర్పంచ్

**కళ్యాణదుర్గం జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్ర బాబు సహకారంతో బుధవారం శెట్టూరు గ్రామ సర్పంచ్ ఊరాల కుమార్ సమక్షంలో శెట్టూరు గ్రామ ప్రధాన వీధుల్లో నూతనంగా వీధి లైట్లు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సమస్యలను ఎమ్మెల్యే సురేంద్రబాబు త్వరితగతిన పరిష్కరిస్తున్నారన్నారు.

## మండలంలో రెచ్చిపోయిన మట్టి మాఫియా

■ రెడ్డిగూడెం నుంచి ఇతర మండలాలకు తరలింపు ■ పట్టించుకోని అధికార యంత్రాంగం

■ అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే!



**రెడ్డిగూడెం జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలంలో మట్టి మాఫియా చెలరేగింది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నియమావళికి ముందు నాటి అధికార పార్టీ నేతల అండదండలతో మండలం నుంచి చుట్టుపక్కల ఉన్న మండలాలకు, వ్యాపారం కోసం ఇటుకల బట్టిలకు ఎలా అనుమతిలు లేకుండా మట్టి దోపిడీ చేస్తున్నారు అని గగ్గోలు పెట్టిన వారు నేడు అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఎలాంటి అనుమతులు లేకుండా ఈ మట్టి దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంది. ఒక రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ ఉన్నారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి .

**మద్దుల పర్వ నుంచి విస్సన్నపేటకు** రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న విస్సన్నపేట మండలానికి పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టి తరలిపోతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా అవుతున్నప్పటికీ ఇటు రెడ్డిగూడెం మండల అధికారులు గానీ విస్సన్నపేట మండలంకు చెందిన అధికారులు కానీ పట్టించుకోవడం లేదు.

**చెరువులను సైతం పెకలిస్తున్న మట్టి మాఫియా:**రెడ్డిగూడెం మండలంలో గల రంగాపురం పెద్ద చెరువు, నాగులూరు ఆర్ అండ్ బీ రహదారి ప్రక్కన గల సాయన్నచెరువు, రావుల చెరువు, పాతనాగులూరు గ్రామం మాలపల్లి చెరువు, ఓటుకుంట, గళ్ల చెరువు ఈ చెరువుల నుండి ప్రక్కనే ఉన్న మైలవరం, చంద్రాల, వెల్వడం ఇటుక బట్టీలకు ఇతరత్రా అవసరాలకు కూడా లారీలు, ట్రాక్టర్లు ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి లారీ మట్టికి 10 నుంచి 15 వేల రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే రుద్రవరం, నరుకుళ్ళపాడు, రెడ్డిగూడెం, అన్నేరావుపేట, మద్దులపర్వ గ్రామానికి చెందిన చెరువుల నుండి ఇటుకలు తయారీకి మట్టి తవ్వకాలు ద్వారా పెద్ద ఎత్తున మట్టి నిల్వలు డంపింగ్ చేస్తున్నారు.

**ప్పట్టించుకోని అధికారులు:**రాజకీయ పార్టీ నేతల అండదండలతో ఈ మట్టి దందా కొనసాగుతున్నందు వలన అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ, ఒక రకంగా మట్టి దోపిడీ దారులకు అధికారులు భయపడుతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా చెరువులను ధ్వంసం చేసే ప్రక్రియకు అధికారులు కళ్లెం వేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటాం-ఎమ్మెల్యే కామినేని

■ సబ్సిడీపై ఇస్తున్న వరి విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా,కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, వరహాపట్నం గ్రామములో కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ని తమ నివాసం వద్ద శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసిన అగ్రికల్చరల్ సిబ్బంది. ఈ సందర్భంగా అగ్రికల్చర్ సిబ్బంది శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ సమక్షంలో రైతులకు కెజి కి 5రు చొప్పున 30 %నస్త్ర%ల బస్తాకి 150రూ రాయితీ తో వరి రైతులకు వరి విత్తనాలు అందజేస్తున్నారని ఒక రైతుకి 5 ఎకరాల వరకు రాయితీ ఇవ్వబడును. అని తెలియజేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ, రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని,ప్రతి రైతు ప్రభుత్వం ఇచ్చే పథకాలతో బంగారం పండించాలని సుఖ సంతోషాలతో ఉండాలి కోరారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నాళ్లకు ఫలించిన శివశక్తి నగర్ వాసుల కల

### శివశక్తి నగర్లో వీధి దీపాలు ప్రారంభం



**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శివశక్తి నగర్ వాసుల ఎన్నో ఏళ్ళు ఎదురు చూపు ఇన్నాళ్లు కు ఫలించాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పర్యటన లో భాగంగా తెదేపా నాయకులు బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే ఎమ్మెల్యే సుజనా చౌదరి పర్యటన సందర్భంగా స్థానికులు తాము నివాసానికి చేరుకోడాని చిమ్మ చీకట్లో రాకపోకలు సాగించాల్సి వస్తోందని, సుజనా చౌదరి ముందు తమ ఇబ్బందులు వివరించారు. దానికి స్పందించిన సుజనా చౌదరి బొమ్మసాని సుబ్బారావు చొరవతో ప్రస్తుతానికి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. బుధవారం ఈ వీధి దీపాలు స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. శివశక్తి నగర్ లోని సాయి అమరావతి హైట్స్,అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్ ల అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా త్వరలో సి సి రోడ్లు, కృష్ణా నదీ తాగునీరు కూడా ఏర్పాటు చేయిస్తామని తెదేపా నాయకులు బొమ్మసాని సుబ్బారావు ఇచ్చిన హామీలు నెరవేరనున్నాయని స్థానికులు ఆశా ఎదురు చూస్తున్నారు. సాయి అమరావతి హైట్స్ అసోసియేషన్ పెద్దలు వాండ్రసి సూర్య ప్రకాశరావు చేతులు మీదుగా ఈ వీధి దీపాలు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించగా మూడు అపార్ట్మెంట్ ల అసోసియేషన్ ప్రతినిధులు ఉమా శంకర్,కనిశెట్టి మహేష్,తాండ్ర విజయ సారధి,కావూరి లలిత, కంచు శ్రీనివాసరావు, జమ్ము శ్రీనివాస్, ఎమ్ శ్రీనివాసరావు, కె కోటేశ్వరరావు, విశ్రాంత ఏఎస్ ఐ షణ్ముఖ, ఇంజేటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## హెూం మంత్రి అనితని కలసి శుభాకాంక్షలు తెలిపిన ఏపిజేఏసి అమరావతి నాయకులు

### నూతన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తాం- బొప్పరాజు వెంకటేశ్వర్లు



**విజయవాడ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గురువారం సచివాలయంలో కార్యాలయంలో భాద్యతలు స్వీకరించిన సందర్భంగా హెూంమంత్రి వంగలపూడి అనిత ని ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటీ కలసి వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పాటైన డైనమిక్ క్యాబినెట్లో అనిత వంగలపూడికి ఎంతో ప్రధానమైన హెూమ్ శాఖ బాధ్యతలు తీసుకోవడం అనిత వంగలపూడి కష్టానికి ఫలితమేనని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగులుగా మా వంతు పాత్ర పోషించి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నూతన ప్రభుత్వానికి తోడ్పాటు, సంపూర్ణ సహకారం అందిస్తామని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోషియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి వివి మురళీ కృష్ణ నాయుడు అన్నారు. ఈ శుభాకాంక్షలు తెలియజేసిన కార్యక్రమంలో ఏపి పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాస రావు వారి కార్యవర్గ సభ్యుల, ఏపి హెూం గార్డులు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు వారి కార్యవర్గ సభ్యులు, ఏపిరేవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ కె.రమేష్ కుమార్, ఏపిపోలీస్ అధికార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు,ఏపి పంచాయితీరాజ్ ఇంజనీర్సు అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు వి.వి.మురళీకృష్ణ నాయుడు కనపర్తి సంగీతరావు,ఏపి ప్రభుత్వడ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాన శ్రీనివాసరావు,ఏపీ క్లాస్ -4 ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్. మల్లేశ్వరరావు, ఏపి కాంట్రాక్టు , ఔట్ సోర్సింగు ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు కే.సుమన్, ఏపీ జెఏసి అమరావతి మహిళా విభాగం చైర్ పర్సన్ పారే లక్ష్మి, సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల అర్లయ్య, తధితరులు కలసి శుభాకాంక్షలు ఏపిజేఏసి అమరావతి, అనుబంద సంఘాల రాష్ట్రకమిటి నాయకులు అందరు కలసి మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు.



## సాగర్ నీటి పైప్ లైన్ల ను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి జూన్ 19 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి పట్టణానికి పొదిలి నుండి సరఫరా అయ్యే సాగర్ పైప్ లైన్లను బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. అధికారులతో డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఎటువంటి అవాంతరాలు లేకుండా సాగర్ నీరు సరఫరా చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సాగర్ నీరును ముందే నిల్వ ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

## జనసేన ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు, ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు అన్న క్యాంటీన్ నందు కొణిదెల పవన్ కళ్యాణ్ మంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్బంగా, కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకుల ఆధ్వర్యములో పేదలకు ఉచిత భోజనం పంపిణి చేసిన కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ రేషన్ డీలర్లు.



**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)**శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని వారి నివాసంలో,జగ్గయ్యపేట నియోజకవర్గంలోని డీలర్లు అందరూ కలిసి,డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను,తాతయ్య కి వివరించి, రాష్ట్రంలో ఉన్న 30 వేల మంది డీలర్ల భవితవ్యం కొరకు,రేషన్ పంపిణీ వ్యవస్థను, డీలర్ల చేతులు మీదుగా,( రేషన్ షాపుల ద్వారా ) పంపిణీ చేయు విధంగా ,వినతిపత్రం ద్వారా శ్రీరాం తాతయ్య కి అందించడం జరిగినది. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ. ఈ విషయమై తాతయ్య డీలర్లకు భరోసా కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి మరియు సివిల్ సప్లై మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేస్తానని తెలియజేసి ఉన్నారు. అందుకు డీలర్లు అందరూ కూడా శ్రీరాం తాతయ్య కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ ప్రకాశరావు, పాపినేని శ్రీనివాసరావు, తాటి రామారావు, బొడ్డు కొండయ్య, బంధం నాగేశ్వరావు, అరిగెలశ్రీనివాసరావు, వడ్డీ కాసులు మరియు నియోజకవర్గంలోని మూడు మండలాలు మరియు టౌన్ డీలర్లు అందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల కిట్లను పంపిణీ చేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)**పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల కిట్లను పంపిణీ చేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ చూపి టీచర్స్ కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నాడు, నేడు పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ప్రారంభానికి ముందే స్లాబ్ పై నీళ్లు నిలుస్తున్నాయని, నాసిరకం పనులు నిర్వహిం చారని,నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అవకతవకలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిపిస్తానని అన్నారు. గత ప్రభుత్వంలో వారి స్వార్థం కోసం చేసిన ప్రతి ఒక్క పని ఎండగడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం మరియు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు

**పుట్టపర్తి జూన్ 19 (వార్తప్రభ)**సికిల్ సెల్ రక్తహీనత ప్రాణాంతకమైన వ్యాధి అని ఓబులదేవుల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కమల్ రోహిత్ పేర్కొన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వారసత్వంగా వచ్చే ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహమైన సికిల్ రక్తహీనత వ్యాధి పట్ల జాగ్రత్త లేకుంటే ప్రాణాపాయం అన్నారు.

# పెనుగంచిప్రోలు లో దొంగతనం



**పెనుగంచిప్రోలు జూన్ 19 (వార్తప్రభ)**గ్రామంలోని గర్ల్స్ హై స్కూల్ సమీపంలోని నెమలిపురి రమేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుమారు 70 గ్రాముల బంగారం, 23,500 రూపాయల నగదును దొంగలించిన దొంగలు,పెనుగంచిప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పెనుగంచిప్రోలు ఎస్ఐ రాంబాబు.

# వేలంపాటలకు అనూహ్య స్పందన





**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)**స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్, జగ్గయ్యపేట నందు సీ భార్గవ , అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ,మైలవరం వారి ఆధ్వర్యంలో 18 వ తేదీ మంగళవారం 8 ద్విచక్రవాహనాలకు మరియు ఆటోలకు నిర్వహించిన వేలంపాటలో అనూహ్య స్పందన లభించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఏత్తున వేలం పాట దారులు హాజరయ్యారు.ప్రభుత్వం నిర్ణయించిన 62,500-/- ధరకు గాను వేలంపాటలో 98,800-/- ఆదాయం లభించడం జరిగింది .అనగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు 58.08శాతం పెరుగుదల కనిపించింది మరియు జీఎస్టీ రూపంలో 17,784-/ రూ పాయల ఆదాయం లభించింది. మరియు ఏప్రిల్ నెలలో జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో 52 కేసుల్లో స్వాధీనం చేసుకొన్న1752 లీటర్ల మద్యం మరియు 67.75 లీటర్ల బీరుని , 7.5 లీటర్ల తాటి కల్లు ను తిరుమలగిరి సమీపంలో ఉన్న ఆటోనగర్ సమీపంలో ధ్వంసం చేయటం జరిగింది.

# మంచినీటి చెరువు మరమ్మత్తుల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని.

కోరుకొల్లు బ్రహ్మంగుడి,అయ్యప్ప స్వామి చెరువులను మంచినీటి చెరువులుగా మరమ్మత్తులు ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని.



**కలిదిండి జూన్ 19 (వార్తా ప్రభ)**ఏలూరుజిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం,కోరుకొల్లు గ్రామములో అయ్యప్పస్వామి గుడి వద్ద చెరువు మరియు బ్రహ్మం గారి చెరువులను మంచినీటి చెరువులుగా మరమ్మత్తుల పనులను ప్రారంభించిన కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు చెరువుల మరమ్మత్తుల పనులను త్వరిత గతిన పూర్తిచేసి ప్రజలకు నీరు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధునికి అశ్రు నివాళు లర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**పెనుగంచిప్రోలు జూన్ 19 (వార్తప్రభ)**గ్రామంలో జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈనాడు గ్రూప్ సంస్థ అధినేత చెరుకూరి రామోజీరావు సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.తెలుగు భాషకు రామోజీరావు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, రామోజీరావు మృతి తెలుగు వారు అందరికీ తీరని లోటు అని అన్నారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి అక్షర యోధులుగా, ఒక మార్గదర్శిగా, నిజాయితీ, విలువలతో కూడిన జర్నలిజంతో తెలుగువారి గుండెల్లో ఆయన ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని అలాంటి మహా యోధుడు మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 500 పైన హైస్కూల్ ప్లస్ పాఠశాలలకు సరైన మార్గదర్శకాలు ఇవ్వండి.

- ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఈ హైస్కూల్ ప్లస్ కొనసాగింపుపై అనేక అనుమానాలు ఉన్నాయి.
- పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఈ హై స్కూల్ ప్లస్ లు ఒక వరం.
- వీటిని పూర్తిస్థాయిలో కొనసాగించేలా తగుచర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ, జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూన్ నెల పూర్తికావస్తున్నా హై స్కూల్ ప్లస్ ల కొనసాగింపు పై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వలేదని, ఈ సంవత్సరం మంజూరు చేసిన 210 హై స్కూల్ ప్లస్ వల్ల రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు కల్పించి హైస్కూల్ ప్లస్ లు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 500 పైగా హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో విద్యార్థులు చేరిక అదే విధంగా వీటిలో గత సంవత్సరం ఏర్పాటు చేసిన 210 పైన హై స్కూల్ ప్లస్ పాఠశాలలకు అధ్యాపకుల నియామకం జరగకపోవడంతో విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు మరియు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల్లో ఆందోళన కొనసాగుతుందని ఈ హై స్కూల్ ప్లస్లు కొనసాగిస్తారో లేదో అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వెంటనే ఈ హై స్కూల్ ప్లస్ లను మేనేజ్మెంట్ వారీగా పేర్లు మార్చి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ లకు జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా పేరు మార్చి పూర్తిస్థాయి అధ్యాపకులను నియమించాలని దీనికోసం అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు ఇచ్చి జూనియర్ లెక్చరర్ గా పదోన్నతి కల్పించాలని కోరారు .తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బడి మానేసే విద్యార్థులు తగ్గుతారని గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెరుగుతుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ప్రతి క్లస్టర్లను ప్లస్ టూ పాఠశాలలు ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం మండలానికి ఒక మహిళా కళాశాలను ఒక కో ఎడ్యుకేషన్ కళాశాలను ఏర్పాటు చేయటం జరిగిందని కానీ తగిన విధివిధానాలను రూపకల్పంలో విపరీతమైన జాప్యం కారణంగా విద్యార్థుల్లో సరైన నమ్మకాన్ని కలిగించలేకపోయామని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇంటర్ విద్య చేరువయ్యేలా చూడాలని తద్వారా విపరీతమైన అప్పుల బారి నుండి సామాన్య ప్రజలను రక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హై స్కూల్ ప్లస్ లను మేనేజ్మెంట్ వారిగా జూనియర్ కళాశాలలుగా మార్చి వాటిలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రజలను జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని కోరారు.

# అరకోర సి ఎస్ ఆర్ నిధులు మంజూరు నిరాశ కలిగించింది

- గ్రీన్ బెల్ట్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి
- కాలుష్య నియంత్రణ పోరాట సమితి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్



**ఇబ్రహీంపట్నం జూన్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):**-డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ సి ఎస్ ఆర్ నిధుల కింద నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ప్రకటించిన సంగతి విధితమే. వీటిపై కాలుష్య నియంత్రణ పోరాట సమితి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ వి టి పి ఎస్ ఎదురుగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ 24 కోట్ల పైచిలుకు రావలసిన నిధులలో కేవలం 4 కోట్లు మంజూరు తీవ్ర నిరాశ కలిగించిందని అన్నారు. అందులో గ్రీన్ బెల్ట్ కోసం కేవలం 30 లక్షలు మాత్రమే కేటాయించారని వాటితో కేవలం 700 మొక్కలు మాత్రమే నాటగలుగుతామని అన్నారు. 10 గ్రామాల్లో 700 మొక్కలు ఏమాత్రం సమంజసమో అధికారులే చెప్పాలని ప్రశ్నించారు. పోరాట సమితి డిమాండ్లను పరిష్కరించడంలో ఎన్ టి టి పి ఎస్ యజమాని పూర్తిగా విఫలమైందని అన్నారు. కాలుష్య నియంత్రణ కొరకు ముఖ్యమైన చర్యల్లో గ్రీన్ బెల్ట్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని కోరారు. మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేసి గ్రామాల అభివృద్ధి పనులు ప్రారంభించాలని అన్నారు. ప్రస్తుతం మంజూరు చేసిన నిధులతో అతి ముఖ్యమైన తాగునీటి సమస్య పరిష్కరించాలని సూచించారు. మిగిలిన రావాల్సిన నిధులను త్వరలోనే మంజూరు చేసి కాలుష్య బాధిత గ్రామాలకు స్థానిక ప్రాధాన్యంతో కేటాయించాలని కోరారు. బూడిద మీద ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. వీటిపిఎస్ వెదజల్లుతున్న విషాన్ని, కాలుష్య కోరల నుండి పూర్తిగా విముక్తి కలిగేవరకు, ఎన్టిటీపిస్ నుండి రావాల్సిన పూర్తి నిధులు వచ్చేవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోరాట సమితి సభ్యులు షేక్ కరిముల్లా, మాధురి, రాజేంద్ర, భవానీ,అనీల్ తదితరులు పాల్గొన్నారు

# అమేజాన్ ఫ్రెష్ సేవలు విస్తరణ

amazon fresh

**ఏలూరు: జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్‌హౌ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడుఅమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.



# కానుమోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ

**హనుమాన్ జంక్షన్,జూన్19(వార్తాప్రభ)**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కానుమూలనందు విద్యార్థులు అందరికీ స్టూడెంట్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. జడ్పిటిసి శ్రీమతి గంగాభవాని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ చింతల శివరామకృష్ణ, అప్పారావులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల తమ వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి బి సురేష్ కుమార్ పాఠశాల ప్రాంగణంలో ప్రకృతి వారోత్సవాలు సందర్భంగా మొక్కలు నాటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎస్ పద్మజ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు తల్లితండ్రులు సహకారాన్ని కోరారు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు నాగరాణి విద్యార్థులను ఉద్దేశించి కొనియాడారు. ఈ సందర్భంగా నూతన విద్యా సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులందరికీ శ్రీ సుంకర శోభా చంద్రబోస్, శ్రీ రమేష్ స్టూడెంట్ కిట్స్ మరియు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు (మాజీ సర్పంచ్), ఉమామహేశ్వరరావు (కోపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు), కర్రీ సత్యనారాయణ, కృష్ణ, సన్నీ బాబు, రాఘవ, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లితండ్రులు విద్యార్థులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే





**హనుమాన్ జంక్షన్,జూన్19(వార్తాప్రభ)**బాపులపాడు మండలం వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా గ్రామ సర్పంచ్ పిల్లా అనితా రామారావు , ఎంఈవో బట్టు సురేష్ కుమార్ గారు, ప్రధానోపాధ్యాయలు మోహన కృష్ణ గారు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రి ప్రైమరీ విద్యను పూర్తి చేసుకున్న 6 గురు విద్యార్థులను పక్కనే ఉన్న మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలల్లో చేర్చడం జరిగింది,. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, ఉపాధ్యాయలు బోధించే పాఠాలు శ్రద్ధగా విని చదువుల్లో బాగా రాణించాలని సర్పంచ్ పిల్లా అనితా రామారావు గారు కోరారు. ఎంపీపీ స్కూల్లో 1 నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేశారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా పాఠశాల అవరణంలో అందరూ ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఇంటింటి సర్వే ద్వారా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించి పాఠశాల్లో చేర్పించవలసిందిగా ఎంఈవో సురేష్ కుమార్ గారు సూచించారు. "నేను బడికి పోతా" అనే కార్యక్రమంను జూలై 12వ తేది వరకు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి సురేష్ కుమార్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త హేమలత, పాఠశాల ఉపాధ్యాయలు , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జూన్ 23న ఎన్ డిఎ కూటమి విజయోత్సవం : ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ జూన్19(వార్తాప్రభ)**: బ్రహ్మ యజ్ఞం శ్రీ భువనేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ మహాస్వామీజీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ లో ఎన్ డిఎ కూటమి అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా రాబోయే 5 సంవత్సరాల కాలం జనరంజక పరిపాలన కొనసాగాలని, ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి



సునాయాసంగా లభించాలని, ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక లోటు లేకుండా నిర్విఘ్నంగా చక్కని పరిపాలన అందించాలని, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తికావాలని, అదేవిధంగా మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అన్ని బ్రాహ్మణ సంక్షేమ పథకాలు త్వరితగతిన అమలులోకి రావాలని ఆకాంక్ష తో రాష్ట్రంలో ఉన్న అన్ని బ్రాహ్మణ సంఘాల సహాయ సహకారాలతో శ్రీ భువనేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ మహాస్వామీజీ వారి ఆశీస్సులతో 23వ తేదీన ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గన్నవరం ఎయిర్ పోర్టు ఎదురుగా గల శ్రీ భువనేశ్వరీ పీఠంలో బ్రహ్మయజ్ఞం నిర్వహిస్తున్నామని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సత్యవాడ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి దంపతీయుక్తంగా పాల్గొని పూర్ణాహుతి నిర్వహించాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రిని ఆహ్వానించిన వారిలో టీ డీ జనార్దన్, బుచ్చి రాంప్రసాద్, సత్యవాడ దుర్గాప్రసాద్, పొదిల నారాయణ మూర్తి, యామిజాల నరసింహ మూర్తి ఉన్నారు. కావున బ్రాహ్మణులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# వడ్డీ డబ్బులు చెల్లించమన్నందుకు దాడి

**ఇబ్రహీంపట్నం, జూన్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):-** వడ్డీ డబ్బులు చెల్లించమని అడిగినందుకు ముగ్గురు నిందితులు దాడికి పాల్పడినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని దాములూరుకు చెందిన అబ్దుల్ ఖాదర్, నాగుల్ మీరా తమ సమీప బంధువులకు కొంత అప్పు ఇచ్చారు. అప్పు తీసుకున్న వారు మళ్లీ అప్పు అడిగారు. దీంతో బాధితులకు తీసుకున్న అప్పునకు వడ్డీ చెల్లించాలని కోరారు. దీంతో అబ్దుల్ ఖాదర్, నాగుల్ మీరాపై బాషి, కమరుద్దీన్, నాగుల్ మీరా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు



**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ, గవర్నర్‌పేట క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,



గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణ, అటవీ, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం సందర్భంగా ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎన్.డిల్లీరావు తో పాటుగా జాయింట్ కలెక్టర్ డాక్టరీ పి.సంపత్ కుమార్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్. తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**



**జవహర్ నగర్ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జన నేత అఖిలభారత కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు కో-ఆప్షన్ సభ్యులు. పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలి**



**అడ్డగూడూరు: జూన్ 19 (వార్తా ప్రభ)** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మరియు ఎసిసి నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అగ్ర నేత రాహుల్ గాంధీకీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. 30 ఏళ్లుగా పార్టీ జెండాని మోస్తూ నికార్సేన కాంగ్రెస్ శ్రేణుల శ్రమ ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, అదేవిధంగా జిల్లాలో రెండు ఎంపీ సీట్లు, అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకోవడం అన్నారు. ఇంటి ఉత్సాహంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా కబురందిస్తే ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన ఎంపీటీసీ గూడెపు (పెండేల) భారతమ్మ భర్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు పాండు గారి నాన్న ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కప్పల రాజేష్ వాళ్ళ నాన్న రాములు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన ఆకుల వెంకన్న ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ వళ్లంభట్ల పూర్ణచందర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, వంగాల సత్యనారాయణ, పూలపల్లి సోమిరెడ్డి, నాగులపల్లి రమేష్, వళ్లంభట్ల రవి, కన్నెబోయిన గంగరాజు, కడారి రమేష్, పనుమటి దుర్గ, పాటి సభిత రాంకుమార్ రెడ్డి, బాలెంల రమేష్, బాలరాజు, మేడబోయిన శ్రీను, అలువాల శంకర్, బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు మారిశెట్టి మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, నవీన్, ఎండి షకీల్, మందుల సోమన్న పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారి బానోత్ వసంతను దారుణంగా హత్య చేసిన కన్న తండ్రిని కఠినంగా శిక్షించాలి

■ **డిమాండ్ చేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



**హైదరాబాద్, జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మియాపూర్ నడిగడ్డ తండా లో మైనర్ బాలిక బానోతు వసంత అదృశ్యము మరియు హత్య చేయబడింది. ఈ ఘటనలో హత్య చేసిన కన్నతండ్రి బానోతు నరేష్ ను కఠినంగా శిక్షించాలని మరియు బానోత్ వసంత ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు . హెచ్డిఎఫ్సి బ్యాంకు నుండి జెపిఎన్ నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కన్నతండ్రె కాలయముడై, కామాంధుడై తన కూతుర్ని కాటేస్తే సమాజం ఎటు పోతుందని ప్రశ్నించారు. మానవతా విలువలు మర్చిపోయి, మమతాను రాగాలను మంటగలిపి, సెల్ ఫోన్లో అశ్లీల వీడియోలకు బానిసై సొంత కూతురిపై అఘాయిత్యం చేయబోయిన ఒక తండ్రి, కూతురు అరవడంతో దగ్గర్లో ఉన్న పొదల్లోకి తీసుకెళ్లి బండరాయితో నెత్తి పగలగొట్టి చంపిన ఒక తండ్రి ఉదాంతం ఇది. ఇలాంటి సమాజం కోసమా ఆనాటి పోరాట యోధులు స్వాతంత్రం తీసుకొచ్చింది. ఏ మనిషి మనిషో ఏ మనిషి మృగమో తెలియని ప్రపంచంలో బతుకుతున్నాం. అనాది నుండి ఆడది మగవాడి చేతులో వివక్షకు గురవుతూనే ఉంది. భారత దేశంలో స్త్రీకి గౌరవం ఉంటదని చెప్పుకోవడంలోనే ఉంది చేతల్లో లేదు. ఎవడైతే ఏంటి ఆడపిల్లని అన్యాయంగా చంపేశాడు. వాడిని కఠినంగా శిక్షించాలని ఇంకెవరు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ జిల్లా అధ్యక్షులు నరసింహ, శేర్లింగంపల్లి బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ అందెల కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షులు భవాని, సరోజినమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, రుక్మిణి, మరియు బీసీ సంఘాల నాయకులు మహిళలు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బానోతు వసంత ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.

# 21, 22 తేదీల్లో కేబీఎన్‌లో ఇండియన్ స్టార్టప్స్‌పై అంతర్జాతీయ సదస్సు



**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి )**కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీల్లో 'ఇండియన్ స్టార్టప్స్ - సమస్యలు - సవాళ్లు అవకాశాలు' అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఈ సందర్భంగా ఆ కళాశాల కమిటీ కార్యాలయంలో సదస్సు పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ పారిశ్రామిక రంగ అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం స్టార్టప్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతలోని నూతన ఆలోచనలకు ప్రోత్సాహాన్ని అందించి పారిశ్రామిక రంగం వైపు అడుగులు వేసే దిశగా తీర్చిదిద్దుతున్నాయన్నారు. ఆ క్రమంలో స్టార్టప్స్‌కు సంబంధించిన అనేక అంశాలపై సుదీర్ఘమైన చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. తద్వారా పారిశ్రామిక రంగానికి యువత అభ్యున్నతికి మేలు జరగుతుందన్నారు. ఆ క్రమంలో తమ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి 21వ తేదీన జరిగే ప్రారంభ సభకు స్థానిక శాసనసభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి వై సత్యనారాయణ (సుజనా)చౌదరి ముఖ్యఅతిథిగా, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సదరన్ రీజనల్ సెంటర్ డైరెక్టర్ ఆచార్య బీ సుధాకర్‌రెడ్డి గౌరవాతిథిగా హాజరవుతారన్నారు. అదేవిధంగా మలేషియాకు చెందిన ఎసియన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆచార్యులు ఆచార్య షరన్‌కుమర్‌షెట్టి కీలకపోన్యాసకునిగా, యుఎస్‌ఏకు చెందిన ఆచార్య సత్యనారాయణ పరియిటమ్ ప్రధాన వక్తగా పలు విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక సంస్థలకు చెందిన ప్రముఖులు వక్తలుగా హాజరవుతారని వివరించారు. రెండో రోజు జరిగే ముగింపు సభకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ రెగ్యులేటరీ అండ్ మోనటరింగ్ కమిషన్ మెంబర్ సెక్రటరీ అండ్ సీఈవో ఆచార్య డీ సూర్యచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరగోపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, అధ్యాపకులు హేమంత్‌కుమార్, అరుణ్‌కుమార్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరిక తీర్చ లేదని కన్న కూతురినే హతమార్చిన కసాయి తండ్రి



**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ):**సభ్యసమాజం తలదించుకునేలా తన కోరిక తీర్చలేదని ఓ కసాయి తండ్రి కన్నకూతురినే కడతేర్చిన సంఘటన మియాపూర్ పరిధిలో చోటు చేసుకున్నది. మియాపూర్ నదిగడ్డ తండాలో అదృశ్యం అయి అనుమానాస్పద స్థితిలో మైనర్ బాలిక(12) మృతి చెందిన విషయం విదితమే.హొ బాలికహొ మృతికి సంబంధించిన కేసును మియాపూర్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఆమె తండ్రే అసలు నిందితుడిగాహొతేల్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను మియాపూర్ ఏసీపీ నరసింహా రావు,మియాపూర్ సీఐ దుర్గ రామలింగ ప్రసాద్, ఎస్సై రాజులతో కలిసి బుధవారం వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల మొదటి వారంలో నరేష్,శారద దంపతులు మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలం, ఎల్లంపేట గ్రామం నుండి మియాపూర్ నడిగడ్డ తండాకు వలస వచ్చారు. ఓ డెలివరీ కంపెనీలో పనిచేస్తున్న నరేష్ నిత్యంహొపోర్న్ వీడియోలు చూస్తూ మద్యం సేవిస్తూ దుర్వ్యసనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో నరేష్ కన్న కూతురుపైనే కన్నేశాడు. అయితే కూతురు ఊరు వెళ్తానని చెప్పడంతో అదే అదునుగా భావించిన నరేష్ ఆమెను బస్సు ఎక్కించి వస్తానని చెప్పి బైక్ పై తీసుకెళ్లి మియాపూర్ కు వచ్చాడు.హొ అక్కడి నుంచి ఆమెనుహొ నడిగడ్డ సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకువెళ్లాడు. తన కోరిక తీర్చాలంటూ బాలిక మీద ఒత్తిడి చేశాడు. అయితే ఆ బాలిక తల్లికి చెప్తానని గట్టిగా అరవడంతో ఇంట్లో వాళ్లకు చెప్తే తన పరువు పోతుందన్న భయంతో ఏ మాత్రం కనికరం లేకుండా జుట్టు పట్టుకుని నేలకేసి కొట్టాడు. బాలిక ముక్కు, చెవులలో నుండి రక్తం కారడం తో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. అయితేహొ బాలిక చనిపోయిందా లేదా అనే అనుమానంతోహొ వరుసగా మూడు రోజుల పాటు బాలిక మృతదేహాన్ని చూస్తూ వచ్చాడు నిందితుడు. మూడు రోజుల తర్వాతహొ భార్య తో కలిసి కూతురు మిస్ అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏడు రోజుల తర్వాత బాలిక ఆచూకీ లభించడంతోహొ సీసీ టీవీ ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విచారణలో బాలిక తండ్రి నరేష్ హత్య చేసినట్లుగా పోలీసుల నిర్ధారణకు వచ్చారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా తానే హత్య చేసినట్లు బాలిక తండ్రి ఒప్పుకున్నాడని ఏసీపీ నరసింహ రావు తెలిపారు.

# కొల్లేటి పెద్దింట్లమ్మ ఆదాయం 7,63,487 రూపాయలు



**కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్నా శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు నెలకొల్పబడిన హుండీలను ఈరోజు ఉదయం గం.10.00 లకు వి. సుధాకర్ తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో తెరచి అందు వచ్చిన కానుకలను లెక్కించగా,62 రోజులకు గాను రూ.7,63,487/-లు నగదు రూపన ఆదాయం వచ్చిందని, ఈరోజు మధ్యాహ్నం గం.3.00 లకు ఆలయ ప్రాంగణంలో శ్రీ అమ్మవారి దేవస్థానం నకు భక్తులచే సమర్పించబడు కొబ్బరికాయలో సగం చెక్కలను ప్రోగుచేసుకొని తీసుకొనిపోవు లైసెన్స్ హక్కునకు టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించగ సదరు పాట పాడుటకు పాటదారులు ఎవరు రానందున పాటను తత్కాలికముగా వాయిదా వేయడమైనదని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినరు. ఈసందర్భంలో ఆలయ సిబ్బంది, శ్రీ పెద్దింట్లమ్మ సేవాసమితి పందిరిపల్లి గూడెం వారు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాధవరం సమీక్షా సమావేశం

**కూకట్ పల్లి, జూన్ 19 (వార్తాప్రభ):**కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జి.హెచ్.యం.సి. అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా అందరి సహకారంతో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను మరియు ట్రాఫిక్ సమస్యలను నిర్మూలించామన్నారు, ప్రభుత్వం మారిన ఆరు నెలల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోగా గత సంవత్సరంలో 65 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీ మంచినీటి పైప్లైన్ లకు శంకుస్థాపనలు చేసి టెండర్లు జరిగిన అలాంటి పనులను పక్కన పెడుతున్నారని జిహెచ్ఎంసి అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రభుత్వాలు మారిన ప్రజలకు చేసే అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని, కూకట్ పల్లి నియోజకవర్గం లోని చెరువుల నందు గుర్రపు డెక్కలు తొలగించాలని, దోమల మందు పిచికారీ చేయాలి అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు తెలిపారు. అంతేకాకుండా అభివృద్ధి కొరకు ఎక్కడికి వెళ్లడానికైనా వెనకాడనని ముఖ్యమంత్రిని మరియు మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసి పెండింగ్ లో ఉన్నకూకట్ పల్లి నియోజకవర్గ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలుపడానికి వెనుకాడనని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, శిరిషా బాబురావు,ఆవుల రవీందర్ రెడ్డి,జూపల్లి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్,మందాడి శ్రీనివాస్ రావు,కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా,అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, శ్రీహరి, జి.హెచ్.యం.సి. డి.సి.లు రమేష్, ఎస్.సి. చెన్నారెడ్డి, వాటర్ వర్క్స్ జి.యం.ప్రభాకర్, ఇంజినీరింగ్ ఈ ఈ సత్యనారాయణ, సి.ఈ., ఏ.ఈ.లు, జి.హెచ్.యం.సి. వివిధ భాగాల అధికారులు పాల్గున్నారు.

# లోకల్ లారీలకు బూడిద లోడింగ్ పక్షపాత ధోరణి

**- కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు ఆరోపణ**



**ఇబ్రహీంపట్నం, జూన్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎన్టీటీపీఎస్ ఫ్లై యాష్ పాండ్ లో లోకల్ లారీలకు లోడింగ్ ఇచ్చే విషయంలో అధికారులు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు ఆరోపించారు. తమ లారీలను అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టడం పట్ల బుధవారం ఆయన యాష్ పాండ్ వద్ద లారీలు నిలిపి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్య ప్రభావిత ప్రాంత ప్రజలకు ఉచితంగా బూడిద లోడింగ్ కు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే రాజకీయ పార్టీల నేతల ప్రమేయం, ఒత్తిళ్లతో ఉద్దేశపూర్వకంగా తమ లారీలను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే వసంత పాలనలో పారదర్శకత ఉంటుందన్న నమ్మకం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టిన లారీలను తొలగించి తిరిగి బూడిద లోడింగ్ కు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కి ఘన సత్కారం



**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్. ఢిల్లీ రావును బుధవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఓటర్ల జాబితా రూపకల్పన నుండి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన తదితర ప్రక్రియలను అధికారుల సమన్వయంతో ఎటువంటి లోటు పోట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు ప్రతి సంవత్సరం జూన్ 20 న రెవిన్యూ డే సెలెబ్రేషన్స్ జరిపేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ ఢిల్లీ రావు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవరపల్లి శ్రీనివాస్, బత్తిన రామకృష్ణతోపాటు, అసోసియేషన్ సభ్యులు, నుదురుమాటి శ్రీనివాస మూర్తి, వి.సాయి మహేష్ బాబు, ఎస్ వి. రవీంద్రనాథ్, యన్.అనుష్ కుమార్, రాష్ట్ర నాయకులు పి. జాహ్నవి, కలెక్టరేట్ యూనిట్ నాయకులు ఏ. రాజేష్ విజయవాడ డివిజన్ నాయకులు యలమంచిలి రవి పాల్గొన్నారు.

# మాజీ సి.ఎం జగన్ ని కలిసిన వైఎస్ఆర్సిపి బీసీ నేత బొట్లా రామారావు



**తాడేపల్లి, జూన్ 19 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, వైఎస్సార్సీపీ ఓటమి గురించి మరియు ప్రకాశం జిల్లా లో నాయకులు, కార్యకర్తలు పై జరిగిన దాడులు గురించి వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇంచార్జి బొట్లా రామారావు చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుచూ ఓటమి పై సమీక్షలు జరుపుతామన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ప్రతి నియోజకవర్గం లో పార్టీ తరపున ప్రతినిధులను అందుబాటులో ఉంచి, ప్రతి రోజు అప్రమత్తం గా ఉండే విధంగా స్వయంగా నా పర్యవేక్షణ ఉంటుందని, ఎవ్వరూ అధైర్యం చెందవద్దని, మనం చేసిన మంచి ప్రజల హృదయాల్లో చిరస్థాయి గా ఉంటుందని, విపక్షాలు ప్రజలకు అబద్ధాలు ప్రచారం చేసి, మోసపు హామీలు ఇవ్వడం వలన కొన్ని ఓట్ల ట్రాన్స్ఫర్ ద్వారా ఓటింగ్ శాతం వ్యత్యాసం తో సీట్లు కోల్పోయామని, కానీ 40 శాతం ఓటింగ్ కలిగిన మనం ప్రజలలో బలంగా ఉన్నామని అన్నారు. వైఎస్సార్సీపీ జీరో నుండి మొదలయ్యిందని, నేడు ఉన్న 40 శాతం ఓట్లు కు తోడు ప్రజలు నిజం తెలుసుకొని మనకు అండగా నిలుస్తారనే విశ్వాసం, నమ్మకం ఉందని జగన్ అన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**నందవరం,జూన్ 19 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని స్థానిక మాచాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నంత పాఠశాల విద్యార్థులకు ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులు మాచాపురం మాజీ సర్పంచ్ కాసింవాలి ఆధ్వర్యములో ఒకటవ తరగతి నుండి ఎనిమిదో తరగతి వరుకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ కాసింవాలి మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులు విద్యార్థులు ఎంత చదివితే అంత ఎదుగుతారు మీకు మంచి భవిష్యత్తు ఉంది మీకు ఏ సమస్య వచ్చినా మీ ఉపాధ్యాయులకు తెలియజేస్తే వాళ్లు మా దృష్టికి తీసుకు వస్తారని వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నడిపి పిరు సాబ్. బడేసాబ్ వాలి. హెచ్ఎం వీర నాగేంద్ర. హరిబాబు.షాషావలి. ప్రమీలమ్మ. రఘునాథ్. మమత. టీడీపీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్సీ విద్యార్థిని ప్రణీతకు 30 వేల ఆర్థిక సాయం



**విస్సన్నపేట,జూన్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎమ్ ఎస్ సి విద్యార్థిని ఎం ప్రణీత కు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు 30 వేల రూపాయల ఆర్థిక చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మట్టా వేణు గోపాల రావు, ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, తెలుగు మహిళ ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల నాగమణి, పల్లెపాం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓం నమోస్తుతే క్షేత్రంలో ఊర్జీశా దర్శనం చేసుకుని మొక్కు బడి చెల్లించుకున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్



**కైకలూరు, జూన్ 19 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజక వర్గం ఎమ్మెల్యే గా గెలిచి శ్రీశ్రీశ్రీ సత్య భగవాన్ శ్రీ ప్రభూజీ వారి అనుగ్రహం స్వీకరించేందుకు కైకలూరు లోని ఓం నమోస్తుతే క్షేత్రంలో బుధవారం ఊర్జీశా దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా క్షేత్రం నిర్వాహకులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. అనంతరం క్షేత్రం ఆవరణం లోని యజ్ఞ గుండం శుభాజ్ఞ ప్రభలో పలు రకాల సమిదలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికల సమయంలోనూ వచ్చి ఊర్జీశా మందిరంలో పూజలు చేశానని శ్రీ ప్రభూజీ వారి అనుగ్రహంతో గెలిచి మళ్లీ వస్తానని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం మొక్కు బడి చెల్లించడానికి వచ్చానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో క్షేత్రం నిర్వాహకులు శ్రీదేవి మాశ్రీ, డా.ప్రశాంతి, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, గంగా నారాయణ మరియు ఓమౌజయా విశ్వ మహిళ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టాగూర్ స్మారక గ్రంథాలయానికి ఎస్.బి.ఐ. వారిచే బుక్ ర్యాక్స్ బహుకరణ



**విజయవాడ, జూన్ 19 (వార్తాప్రభ) :** బందర్ రోడ్, గవర్నర్ పేట , విజయవాడ నందు గల టాగూర్ స్మారక గ్రంథాలయానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్-1 , విజయవాడ వారు బుధవారం ముప్పై వేల (30,000/-) రూపాయల విలువ గల పదిహేను(15) ఐరన్ బుక్ ర్యాకులు బహుకరించారు. ఈ సందర్భం గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లబ్బిపేట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ యం.వి. యస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తోడ్పాటు అందిస్తుంది అని పేర్కొన్నారు. గ్రంథాలయ అభివృద్ధిలో తాము భాగస్వాములు అవటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ టాగూర్ గ్రంథాలయం ఎంతో మంది పేద విద్యార్థులకు, చదువరులకు బాసటగా నిలుస్తుంది అని, ఇక్కడ చదువుకుని ఎంతో మంది విద్యార్థులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించారు అని , అటువంటి గ్రంథాలయ అభివృద్ధి కి తమవంతు సహకారంగా ఈ బుక్ ర్యాకులను బహుకరిస్తున్నామని తెలిపారు. విజయవాడ జోనల్ మేనేజర్ డి.విజయ కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతున్న ఈ గ్రంథాలయానికి ఏమిచ్చినా తక్కువే అని తెలిపారు. తమ వంతు సహకారంగా ఈ పుస్తకాల ర్యాకులను తమ వంతుగా బహుకరిస్తున్నం అని తెలిపారు. అనంతరం గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి గారు వారికి శాలువా , జ్ఞాపిక సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. గ్రంథాలయ ఉన్నతికి వారు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొని దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# స్వీయ ధ్రువీకరణ ద్వారానే చర్మకారుల పెన్షన్ మంజూరు చేయాలి

- చర్మకారులందరికి వృత్తి కేంద్రాలు నిర్మించి, కిట్లు ఇవ్వాలి
- ఎపిసివియస్ డిమాండ్



**ఎమ్మిగనూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** చర్మకారులు అందరికి స్వీయ ధ్రువీకరణ ఆధారంగానే పెన్షన్ ను మంజూరు చేసి, వృత్తి కేంద్రాలను నిర్మించి ఇవ్వడం తోపాటు వృత్తి కిట్లను వెంటనే ఇవ్వాలని ఎపిసివియస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం డి ఆనంద్ బాబు, సుమాల అంథోని డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణం లోని శివ సర్కిల్, ఎస్బిఐ ఏటియం పైనున్న కెవిపియస్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా కమిటి సమావేశం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ చక్రపాణి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎపిసివియస్ జిల్లా అధ్యక్షులు యం డి ఆనంద్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల అంథోని మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని సచివాలయ అధికారులు గత ప్రభుత్వం ఇచ్చిన క్లారిటీ లేని తికమక సర్కులర్ ఆధారంగా నిరక్షరాస్యులుగా ఉన్న నిరుపేద చర్మకారులను అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. సర్టిఫికెట్ ఉంటేనే పెన్షన్ అంటూ సర్కులర్ ఇచ్చి, సర్టిఫికెట్ ఇచ్చే వారు ఎవరు అనేది తేల్చకుండా, పెన్షన్ లు నమోదు చేయకుండా ఆపారన్నారు. షాపుంటేనే పెన్షన్ అని మరో మెలిక పెట్టారని, జిల్లా కేంద్రంగా ఉన్న కర్నూలైన, రాష్ట్ర కేంద్రంగా ఉన్న విజయవాడ అయినా చర్మకారుల వృత్తి కేంద్రాలు చినిగిన గొడుగు, పాత బ్యానర్ క్రింద, చెట్టు, గోడ ల పక్కన పెట్టుకుని కుట్టడమే తప్ప ప్రత్యేక వృత్తి కేంద్రాలు లేవని, ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు. 20 వేలు విలువ చేసే చర్మకారుల వృత్తి కిట్లను ఇస్తామని ఇచ్చిన సర్కులర్ ను గత ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని, నూతన ప్రభుత్వం కలుగజేసుకుని వెంటనే ఇవ్వాలన్నారు. స్వీయ ధ్రువీకరణ ద్వారానే పెన్షన్ కు నమోదు చేసుకోవడం తోపాటు, చర్మకారుల వృత్తి పెన్షన్ ను 6000 కు పెంచి ఇవ్వాలన్నారు. అనేక సమస్యలతో కలగలిసి జీవిస్తున్న చర్మకారులకు ప్రత్యేక భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశం లో ఎపిసివియస్ జిల్లా ఉపాధ్యక్షులు సుమాల రాజు, రామకోటి హనుమంతు, గర్జి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటెప్ప, ఆదామ్, నాగరాజు, రత్నం జిల్లా కమిటి సభ్యులు ప్రకాశం, రంగస్వామి, మద్దిలేటి, దేవదాసు, శాంతిరాజు, మోషన్న, తోటయ్య, మోహన్, దేవసహాయం, రాజు, ఏసన్న, పుల్లెల బాబు, దేవరాజు, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువ రచయితల సమ్మేళనం జిల్లా కన్వీనర్ గా భమిడిపాటి

**శ్రీకాకుళం,జూన్ 19 (వార్తాప్రభ) :** విజయవాడ కేంద్రంగా కృష్ణాజిల్లా రచయితల సంఘం, ప్రపంచ తెలుగు రచయితల సంఘం సంయుక్తంగా డిసెంబర్ 28,29 తేదీలలో నిర్వహించనున్న 'జాతీయ తెలుగు యువ రచయిత ల సమ్మేళనం ' కు శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ గా గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ విభాగధిపతి భమిడిపాటి గౌరిశంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక కన్వీనర్ డా. జి. వి. పూర్ణచంద్ తెలియజేశారని గౌరిశంకర్ బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. జిల్లాలో వివిధ పాఠశాల లు, కళాశాల లు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, నలభై ఇయర్స్ లోపు ఉన్న రచయిత, రచయిత్రి లు ఇందులో పాల్గొనవచ్చని, విద్యార్థులు కు ఎటువంటి రుసుం లేదని, ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తారని అయన తెలిపారు. మరిన్ని వివరాలు కు 949285 8395 నెంబర్ లో తెలుసుకోవచ్చాన్నారు. ఈ సందర్భంగా గౌరిశంకర్ ని గురజాడ విద్యా సంస్థల అధినేత జి. వి. స్వామినాయు డు, కళాశాల ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు అభినందించారు.

# మొక్కు తీర్చుకునేందుకు జమలాపురం తరలి వెళ్లిన టీడీపీ కూటమి శ్రేణులు



**జి.కొండూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించడంతో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ శ్రేణులు మొక్కు తీర్చుకునేందుకు జమలాపురం తరలి వెళ్లారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో పాటు, ముఖ్య మంత్రి గా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించడం, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తిరుగులేని విజయాన్ని అందుకున్నందుకు గాను ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగు యువత,ఎమ్మెల్యే వసంత అభిమాను లు బుధవారం ఉదయం జి.కొండూరు నుంచి జమలాపురం వరకు పాదయాత్ర చేపట్టారు.ఈ పాదయాత్రను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), లంకా రామకృష్ణ వరప్రసాద్ తదితరులు పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్డీఏ కూటమి నేతలు జవలాపురం వరకు తమ పాదయాత్ర కొనసాగించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు జమలాపురం లోని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకు న్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉయ్యూరు వెంకట నరసింహారావు,పటాపంచల నరసింహారావు, కందుల విశ్వకుమార్ బడుగు రమేష్, వేములకొండ వెంకటేశ్వ రరావు,పజ్జూరు శ్రీనివాసరావు, బేతపూడి నరసయ్య,ఉయ్యూరు రమణ, హనుమంతరావు బీజేపీ, టీడీపీ, జనసేన కుటుంబ సభ్యులు తెలుగు యువత పాల్గొన్నారు.

# విస్సన్నపేట ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా నూతన కమిటీ తీర్మానం

**విస్సన్నపేట,జూన్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా సోదరుల సమావేశంలో కొన్ని ప్రత్యేక తీర్మానాలు చేయడం జరిగింది. మీడియా మిత్రుల అభిప్రాయాల సేకరణ అనంతరం అనేక తీర్మానాలతో బలమైన కమిటీని ఏర్పాటు చేయడం కోసం చర్చించి అందరూ ఏకాభిప్రాయంతో నూతన మీడియా కమిటీ ఆవిర్భావ కొరకు తొలి అడుగు వేశారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గతంలో ఉన్న కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఏర్పాటు చేయడం , గతంలో 2011 న జిల్లాలో మొట్టమొదటిగా రిజిస్ట్రేషన్ చేయించిన విస్సన్నపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ను పునరుద్ధరిస్తూ తిరిగి ఏర్పాటు చేసే విధంగా ముందుకు వెళుతున్నట్టు ప్రకటించారు. పాత కార్యవర్గం రద్దుతో నూతన కార్యవర్గాన్ని త్వరలో తెలియజేస్తామని ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జంగం కిరణ్, పగుట్ల శాంతా భూషణం, మేడా కమలాకర్, ఆడెపు సర్వేశ్వరరావు, రవి,ఇస్సాకు, కొడపాక అప్పారావు, కొంగర బ్రహ్మ ప్రసాద్,, మోహన్ రావు,సుబ్బారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగ అభివృద్ధికి.. ప్రైవేటు వైద్యులు తమ వంతు సహకారం అందించాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పెద్దలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐఎంఈ అధ్యక్షుడు డాక్టర్ పాలడుగు వెంకట్రావు, ఉపాధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్, నాయకులు డాక్టర్ కొనుకొల్లు శ్రీనివాస్, డాక్టర్ ఉండవల్లి సురేష్ కుమార్ లు రాముకు నోటు పుస్తకాలు అందజేసి శుభాభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వైద్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా గుడివాడలో వైద్యరంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఐఎంఏ ఎమ్మెల్యే రాము నాయకులకు సూచించారు. అనంతరం ఈనెల 22వ తేదీన ప్రారంభించే 'సపోర్టింగ్ స్కాలర్స్' సంస్థ ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా డాక్టర్ పొట్లూరి వంశీ ఎమ్మెల్యే రాముకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపే 9, 10 తరగతులకు చెందిన మొదటి పదిమంది విద్యార్థులకు 'సపోర్టింగ్ స్కాలర్స్' సంస్థ ద్వారా స్కాలర్షిప్ లను అందించడమే కాక.. ఉపాధ్యాయులకు ద్రోణాచార్య అవార్డులను కూడా అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తమ సంస్థ ద్వారా కృషి చేస్తామని పొట్లూరు వంశీ పేర్కొన్నారు. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న సపోర్టింగ్ స్కాలర్స్ సంస్థ ద్వారా పదిమందికి మంచి చేస్తూ.. మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తూ.. సంస్థను ఏర్పాటు చేసిన డాక్టర్ పొట్లూరి వంశీని ఎమ్మెల్యే రాము ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో.. ప్రజలకు అవసరమైన సేవలు అన్నివేళలా అందుబాటులో ఉండాలి.. వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో.... ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అన్నివేళలా అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మోటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు సిబ్బంది.. మర్యాదపూర్వకంగా కలిశారు. నోట్ పుస్తకాలు అందజేస్తూ వైద్యులు ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన కార్యక్రమ అవగాహన దినోత్సవ ప్రచార ఫ్లెక్సీలను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. మండలంలోని ప్రధానమైన మోటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు మరియు అందుబాటులో ఉన్న వైద్య వసతుల వివరాలను ఎమ్మెల్యే రాము అడిగా తెలుసుకున్నారు. చిన్నచిన్న కేసులను కూడా గుడివాడ రిఫర్ చేయవద్దంటూ వైద్య అధికారులకు సూచన చేశారు. ఆరోగ్య కేంద్రంలోని సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కరిస్తానని... వైద్య అధికారులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన వైద్యం, విద్య పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరి ప్రచారానికే పరిమితం కాకుండా.. ఎన్డీఏ ప్రభుత్వం వాస్తవికతకు దగ్గరగా సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలతో ఇప్పటికే రివ్యూ సమావేశాలు నిర్వహించామనీ, అంచనాల నివేదికలు అందిన తర్వాత.. శాఖల వారీగా సమస్యల పరిష్కారం లేదా అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి దీప్తి, డాక్టర్ పి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రోటీన్ ఫుడ్స్ తింటే షుగర్ వ్యాధి కంట్రోల్ అవుతుందట..






వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు



ప్రోటీన్స్ పుష్కలంగా ఉండే కొన్ని ఫుడ్స్ తీసుకుంటే షుగర్ పేషెంట్స్ హెల్ప్ చేస్తుంది.షుగర్ ఉన్నవారు వారి హెల్త్, ఫుడ్.. రెండింటిపై కేర్ తీసుకోవాలి. ఎందుకంటే, ఆహారంలో హెచ్చుతగ్గులు ఉంటే.. అది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. ఇలా సరైన ఆహారం తీసుకుని మందులు వాడితే షుగర్ని కంట్రోల్ చేసుకోవచ్చు. అయితే, చాలా మంది డయాబెటిక్ డైట్ గురించి మాట్లాడేటప్పుడు కార్బోహైడ్రేట్స్, కొవ్వుల మాత్రమే తీసుకోవాలంటారు. కానీ, ప్రోటీన్ తీసుకోవడం కూడా ముఖ్యం. ముఖ్యంగా, ఆహారం నుంచి లభించే ప్రోటీన్స్ని తీసుకోవడం చాలా ముఖ్యం. కానీ, ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటే కిడ్నీ దెబ్బతింటుంది. కాబట్టి, దీని గురించి డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది. ప్రోటీన్ ఉన్న ఫుడ్స్ షుగర్ పేషెంట్స్కి మంచిది.



**హోల్ గ్రెయిన్స్..** వారానికి ఐదు కప్పుల హోల్ గ్రెయిన్స్ తీసుకోవడం మంచిది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కడుపు నిండుగా ఉంటుంది. ఎక్కువగా తినలేరు. బరువు కంట్రోల్ అవుతుంది. దీంతో ఊబకాయం ప్రమాదం తగ్గుతుంది. షుగర్ని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది.

**గుడ్లు..** టైప్ 2 డయాబెటిస్తో బాధపడేవారు రోజుకి రెండు గుడ్లు తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి లిపిడ్స్ మెరుగ్గా చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను, రక్తపోటుని కంట్రోల్ చేసుకోవచ్చు.


**చికెన్...** చికెన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. హైపోగ్లైసీమిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. మధుమేహాన్ని నియంత్రించడానికి ఇతర ప్రోటీన్ సోర్సెస్ కంటే చికెన్ మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి.



**చేపలు..** చేపలు, సముద్రపు ఆహారం తీసుకునేవారు డయాబెటిక్ రెటినోపతితో బాధపడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అధ్యయనాలు కనుగొన్నాయి.

**లో ఫ్యాట్ మిల్క్ ప్రోడక్ట్స్..** లో ఫ్యాట్ మిల్క్ ప్రోడక్ట్స్ ఆరు నెలల పాటు తీసుకుంటే ఇన్సులిన్ నిరోధకత మెరుగవుతుంది. దీని వల్ల శరీర బరువు, లిపిడ్స్పై ఎలాంటి ప్రభావం చూపదు.

**సీడ్స్..** కొన్ని సీడ్స్లో కేలరీలు తక్కువ, ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని సాయంత్రం స్నాక్గా తీసుకోవచ్చు. టైప్ 2 డయాబెటిస్లో బాదం, వాల్నట్స్, పొద్దుతిరుగుడు గింజల్లో రక్తంలో చక్కెర స్థాయిలని మెరుగ్గా చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.





**సోయా ప్రోడక్ట్స్..** య్యని సోయా ఉత్పత్తులు, ఐసోఫ్లేవోన్స్ టైప్ 2 దయాటిస్లో రక్షణగా పనిచేస్తాయి. అయితే సోయా ప్రోడక్ట్స్ని ప్రాసెస్ చేసిన సోయా పాలు, సోయా స్నాక్స్కి దూరంగా ఉండాలి. ఇందులోని చక్కెర శాతం గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి

# 130 కి పైగా ప్రాంతాల్లో అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు



**అమలాపురం,జూన్ 19 (వార్తాప్రభ) :** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

# పవన్ కల్యాణ్ భార్య అన్నా లెజినోవా ఆస్తుల విలువ తెలుసా?



వార్తాప్రభ సినిమా..

జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఈరోజు సచివాలయంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, శాస్త్ర, సాంకేతిక, పర్యావరణ శాఖలకు మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి 70వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో భారీ విజయాన్ని దక్కించుకోవడమేకాదు తన పార్టీ జనసేన పోటీచేసిన 21 నియోజకవర్గాల్లోను తనతో సహా 21 మంది అభ్యర్థులను గెలిపించుకొని చరిత్ర సృష్టించారు. ఈ సమయంలో ఆయనకు కుటుంబ సభ్యుల నుంచి పూర్తి మద్దతు లభించింది. పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా నుంచి పూర్తి సహకారాన్ని అందుకున్నారు.

**పరస్పర అంగీకారంతోనే విడిపోయారు..** అన్నా లెజినోవాకు ముందు రేణూదేశాయ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. బద్రి సినిమా సమయంలో వీరి మధ్య ప్రేమ చిగురించింది. జానీలో కూడా కలిసి నటించారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. తర్వాత మనస్పర్థలు రావడంతో ఇరువురూ పరస్పర అంగీకారంతో విడిపోయారు. తర్వాత తీన్ మార్ సినిమా చేసే సమయంలో అన్నా లెజినోవా పవన్ కు పరిచయం అయ్యారు. ఆమె రష్యాకు చెందిన ఒక మోడల్, నటి. వీరి పరిచయం ప్రేమగా మారడంతో అన్నయ్య చిరంజీవి సలహా ప్రకారం పెళ్లి చేసుకున్నారు.

**హైరేంజ్ లో ఆస్తులు విలువ..** పవన్ కల్యాణ్-అన్నా లెజినోవాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అధికారికంగా ప్రకటన ఏదీ లేకున్నప్పటికీ ఆమెకు చాలా హైరేంజ్ లో ఆస్తులు ఉన్నట్లు సమాచారం. మొత్తం వాటి విలువ రూ.1800 కోట్ల వరకు ఉంటుంది. అయితే తన భార్య ఆస్తి నుంచి పవన్ రూపాయి కూడా ఆశించలేదు. జనసేన పార్టీని నడిపించేందుకు తనకు సినిమాలద్వారా వచ్చే పారితోషికాన్నే ఉపయోగించుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు లక్ష రూపాయల చొప్పున తన సొంత డబ్బును నష్టపరిహారంగా అందజేశారు. ఈ విషయంలో సినీ పరిశ్రమతోపాటు రాజకీయ రంగం నుంచి కూడా (వైసీపీ మినహా) ఆయనపై ప్రశంసలు వెల్లువెత్తాయి.

# మోటూరు, గురుకుల పాఠశాలలో సమస్యలు..
# పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన అధ్యాపకులు



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులతో మాట్లాడి.. తక్షణమే అవసరమైన ప్రధాన సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. బుధవారం మోటూరు గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలంటూ ఆపాఠశాల అధ్యాకులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన గురుకుల పాఠశాలలోనే ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరం అన్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా మార్చేశామంటూ చెప్పుకుంటున్న గత ప్రభుత్వం.. ఐదేళ్లుగా ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని మండిపడ్డారు. చిన్నపాటి సమస్యలు కూడా పరిష్కారం కాక.. విద్యార్థులు పడుతున్న అవస్థలు వింటుంటే గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను.. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థలో అందరికీ మంచి జరిగేలా అసలైన మార్పులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బూరగడ్డ సంజీవినిదేవి, పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి మాజీ అల్లుడు శిరీష్ భరద్వాజ్ మృతి.. వైరల్ పోస్ట్




చిరంజీవి చిన్న కూతురు శ్రీజ మాజీ భర్త శిరీష్ భరద్వాజ్ మృతి చెందినట్లుగా నటి శ్రీరెడ్డి ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. శిరీష్ భరద్వాజ్ అనారోగ్యంతో కన్నుమూసినట్లుగా సమాచారం. లంగ్స్ డ్యామేజ్‌తో హాస్పిటల్‌లో చేరిన ఆయన ఆరోగ్యం విషమించడంతో మరణించినట్లుగా తెలుస్తోంది. "శిరీష్ భరద్వాజ్ (చిరంజీవి మాజీ అల్లుడు) ఇక లేరు. ఇప్పటికైనా నీకు శాంతి దొరికిందిరా శిరీష్. అందరూ నిన్ను మోసం చేశారు" అంటూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టింది శ్రీరెడ్డి.

**శ్రీజ- శిరీష్ పెళ్లి..** శ్రీజ కొణిదెల మొదట శిరీష్ భరద్వాజ్‌ను 2007లో ప్రేమ వివాహం చేసుకున్నారు. పెద్దలను ఎదిరించి మరీ వీరు పెళ్లి చేసుకోవడం అప్పట్లో సంచలనం రేపింది. అయితే మనస్పర్థలు రావడంతో 2014లో వీరిద్దరూ విడిపోయారు. అప్పటికే వీరికి ఒక కుమార్తె పుట్టింది. శిరీష్ నుంచి విడిపోయిన తర్వాత శ్రీజ ప్రముఖ వ్యాపారవేత్త కళ్యాణ్ దేవ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కలిశారు. 2016లో బెంగళూరులో అంగరంగ వైభవంగా వీరి వివాహం జరిగింది. ఈ జంటకి కూడా ఒక కుమార్తె పుట్టింది. అయితే వీరు గతేడాది విడిపోయారు.మరోవైపు శ్రీజ మొదటి భర్త శిరీష్ భరద్వాజ్ 2019లో మరో వివాహం చేసుకున్నారు. అనంతరం బీజేపీలో చేరి రాజకీయాల్లో కూడా చురుగ్గా ఉన్నారు. ఆరోగ్య సమస్యల కారణంగా తాజాగా ఆయన కన్నుమూసినట్లు తెలుస్తోంది.

# సీనియర్ న్యాయవాది మాతంగి.... రామచంద్రరావుకు బార్ అసోసియేషన్ నివాళి



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** పేద వర్గాల న్యాయవాదిగా పేరుగాంచిన ప్రముఖ సీనియర్ న్యాయవాది మాతంగి రామచంద్రరావు (ఎం.ఆర్.సి) అంతిమయాత్ర ఘనంగా నిర్వహించారు. గుడివాడ బార్ అసోసియేషన్ లో సుమారు 40 ఏళ్లు న్యాయ-వాదిగా పనిచేసి పేదల న్యాయవాదిగా పిలవబడే ఎం.ఆర్.సి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. గుడివాడ పట్టణం నాగవరప్పాడు లోని తన స్వగృహం నందు బుధవారం అంతిమ యాత్ర నిర్వహించారు. పలువురు న్యాయవాదులు, ప్రముఖులు రామచంద్రరావు మృతదేహాన్ని సందర్శించి సంతాపం ప్రకటించారు. సామాన్య ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి న్యాయం చేయటానికి తన జీవితాన్ని వెచ్చించారని పలువురు పేర్కొన్నారు. ఏఎన్ఆర్ కాలేజీ లో విద్యాభ్యాసం చేస్తున్న సమయం లో యూనియన్ లీడర్ గా వ్యవహరించారు. క్రికెట్ టీం ను ఏర్పాటు చేసి ప్రోత్సహించారు. బారు అసోసియేషన్ లోను, వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో లీగల్ సెల్ అధ్యక్షుడిగా పలు పదవులను నిర్వహించారు. ఎంతోమంది జూనియర్లను అడ్వకేట్లు గా మరియు మేధావులుగా తీర్చిదిద్దారు. సంతాపం తెలిపిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి హరినాథ్, వైస్ ప్రెసిడెంట్ బొల్లవరపు అజయ్ బాబు కె.శివప్రసాద్, అట్లూరి హేమంత్, జూనియర్ గా పనిచేసిన ఎన్. నాగమణి తదితర న్యాయవాదులు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్.భాస్కరరావు, బొల్లాపల్లి ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రజనీకాంత్‌తో నటించి తప్పు చేశా.. స్టార్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్

గత కొన్ని సంవత్సరాలుగా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా ఫెయిల్ అవుతున్నాయి. "జైలర్"ను మినయిస్తే.. మిగిలిన సినిమాలు ఆశించిన విధంగా ఆకట్టుకోలేకపోతున్నాయి. కబాలి, కలా, దర్బార్, పెద్దన్న వంటి సినిమాలు ఫ్లాప్‌లుగా నిలిచాయి. దీంతో రజినీకాంత్ సినిమాలపై ప్రేక్షకులకు ఆసక్తి తగ్గిపోయింది. ఇక తాజాగా రజనీకాంత్ నుంచి వచ్చిన "లాల్ సలాం" సినిమా పరిస్థితి ఇలానే ఉంది. అసలు "లాల్ సలాం" అనే సినిమా ఒకటి వచ్చిందనే విషయం ప్రేక్షకులకు తెలియదంటే .. రజనీకాంత్ సినిమాల పరిస్థితి ఎంత దారుణంగా తయ్యారైందో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు రజనీకాంత్ నుంచి సినిమా వస్తుందంటే తమిళ, తెలుగు రాష్ట్రాల్లో ఓ పండుగ వాతవరణం కనిపించేది. కాని ఇప్పుడు ఆ పరిస్థితికి పూర్తి విరుద్దంగా మారిపోయింది. రజనీకాంత్ స్టామినా తగ్గిపోవడంతో పాటు, యంగ్ హీరోలు బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడంతో సూపర్ స్టార్ హవా తగ్గిపోయిందనే చెప్పాలి. తెలుగులో అయితే రజనీకాంత్ మార్కెట్ రోజు రోజు తగ్గిపోతుంది. "లాల్ సలాం" కలెక్షన్లు చూస్తే ఇది నిజమే అనిపిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా రజనీకాంత్‌పై షాకింగ్ కామెంట్స్ చేశారు ప్రముఖ నటి, సింగర్ మోహన్ దాస్. సింగర్ కెరీర్ స్టార్ట్ చేసిన మోహన్ దాస్ ఆ తర్వాత హీరోయిన్‌గా మారి ఎన్టీఆర్, మంచు విష్ణు, నాగార్జున వంటి హీరోలతో నటించారు. కెరీర్ సక్సెస్ ఫుల్‌గా సాగుతున్న సమయంలో ఆమె క్యాన్సర్ బారిన పడ్డారు. ఆ తర్వాత తమిళ, మలయాళ చిత్రాల్లోనే నటిస్తూ బిజీగా నటిగా మారారు. ఇటీవల విజయ్ సేతుపతి నటించిన మహారాజా సినిమాలో నటించింది మమతా మోహన్ దాస్. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలో పాల్గొన్న మమతా మోహన్ దాస్ రజనీకాంత్ గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. కుసేలన్ మూవీలో ఓ పాట కోసం రజనీతో ఒప్పందం కుదుర్చుకుని 2 రోజుల పాటు కష్టపడి సాంగ్ చేసానని.. అయితే ఆ సినిమాలో నేను చేసిన పార్ట్ మొత్తం డిలీట్ అయింది. కేవలం ఆ పాటలో ఒక్క సెకను మాత్రమే కనిపిస్తానని.. అది చూసిన నాకు అసలు కుసేలన్ సినిమాలో ఎందుకు నటించానో అనిపించిందని సంచలన కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రజనీకాంత్ సినిమాపై మమతా మోహన్ దాస్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అంగన్ వాడీ కేంద్రాలు..

- గుడివాడ అర్బన్ పరిధిలో గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రామ్స్
- అంగన్ వాడీలను సద్వినియోగ పర్చుకునేల చిన్నారులను చేర్పించాలి..



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్టు గుడివాడ అర్బన్ పరిధిలో గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రామ్స్‌లో భాగంగా జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు అంగన్‌వాడీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పట్టణంలోని మందపాడు 2, 17వ వార్డు చర్చి స్లమ్ ఏరియా అలాగే స్లేటర్ పేట, సత్యనారాయణపురం, శ్రీరాంపురం మరియు 19వ వార్డు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ అయిన సిడిపిఓ మేడమ్ విజయ ఫ్లారెన్స్ చిన్నారుల గురించి మాట్లాడుతూ.. అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా అనేక విద్యా సంబంధమైన అంశాలు శారీరక సౌష్టవం పెంపొందే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొనే విధంగా ప్రతి చిన్నారిని అంగన్ వాడీ కేంద్రంలో చేర్పించాలనీ కోరారు. రైట్ టూ ఎడ్యుకేషన్ (ఆర్.టి.ఈ) యాక్ట్ క్రింద పరిధిలోని స్లేటర్ పేట అంగన్ వాడీ కేంద్రం నుండి ఒకరు, శ్రీరాంపురం కేంద్రం నుంచి ఇద్దరూ, 6వ వార్డు. 1 నుండి ముగ్గురు చిన్నారులను కె.కె.ఆర్ గౌతమ్ మరియు విశ్వభారతీ లో ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు స్థాయిలో సూపర్‌వైజర్స్, అంగన్ వాడీ వర్కర్స్, ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, ఎంఎస్‌కె లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 21న గణేష్ ఆసుపత్రి ప్రారంభం..






**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్ లోని డోర్ నెం. 10/208 లో ఈనెల 21వ తేదీ శుక్రవారం ఉదయం. 10.28 నిమిషాలకు గణేష్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్నట్లు డా॥ పవన్ గణేష్ యలవర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జూబ్లీ హిల్స్ అపోలో ఆసుపత్రి కార్డియోథొరిసిక్ మరియు మినిమల్ యాక్సిస్ సర్జన్ పద్మశ్రీ డా॥ ఆళ్ళ గోపాలకృష్ణ ఆసుపత్రిని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము హాజరవుతారన్నారు. గౌరవ అతిథులుగా మాజీ మంత్రివర్యులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, లయన్స్ మల్టీ సర్వీసెస్ సెంటర్ చైర్మన్ డా॥ వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఐ.ఎం.ఏ గుడివాడ శాఖ అధ్యక్షుడు డా॥ పాలడుగు వెంకటరావు, మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరరావు, గుడ్లవల్లేరు లక్ష్మీ నర్సింగ్ హోం చైర్మన్ డా॥ ఉప్పలపాటి వేణుగోపాలరావు తదితరులు పాల్గొంటారనీ తెలియజేశారు. ఆత్మీయులు విచ్చేసి ఆశీస్సులు అందించాలనీ పవన్ విజ్ఞప్తి చేశారు.

**వైద్యరంగంలో మరో యువకెరటం: డా॥ పవన్ గణేష్ యలవర్తి**

సాహితీ కళా సాంస్కృతీక రంగాలకు అలవాలమైన గుడివాడలో క్రమక్రమంగా విద్యా వైద్య రంగాలు అగ్రగ్రామిగా అభివృద్ధి చెందుతున్నాయి. ఇప్పటికే పట్టణంలో సీనియర్ వైద్యులు ఇప్పటికీ తమ వంతు సేవలు అందిస్తున్నారు. ఇదే తరహాలో ఇటీవల కాలంలో యువ వైద్యులు తమ సేవలను ప్రారంభించారు. అదే కోవలో గణేష్ హాస్పటల్స్‌ను ప్రారంభించనున్నారు డా॥ యలవర్తి పవన్ గణేష్.. స్థానిక విశ్వభారతిలో ప్రాధమిక విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు. తదుపరి దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చెన్నైలోని శ్రీ రామచంద్ర మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మరియు ఎంఎస్ జనరల్ సర్జన్ పోస్టు గ్రాడ్యుయేషన్‌ను పూర్తి చేశారు. అనంతరం బెంగుళూరు ఎంఎస్ రామయ్య మెడికల్ కాలేజీలో సూపర్‌స్పెషాలిటీ కోర్సు ఎంసిహెచ్ యూరాలజీను పూర్తి చేశారు. తను పుట్టిన ఊరుపై మక్కువతోనే ఇక్కడే వైద్య సేవలు ప్రారంభించాలనీ ధృఢ సంకల్పంతో ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు. అత్యంత ఆధునాతన సాంకేతిక పరికరాలను ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# నేటి నుండి మూడు రోజుల పాటు 2024-25/26 విద్యా సంవత్సరమునకు కృష్ణాజిల్లా నందు ఐ.టి.ఐ.ప్రవేశాలు



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** 2024-25/26 విద్యా సంవత్సరమునకు గాను కృష్ణా జిల్లా నందు అడ్మిషన్స్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల తేదీలు 21, 22 మరియు 24వ తేదీలలో ఉదయం 8 గం॥ల నుండి జరుపబడునని కృష్ణా జిల్లా కన్వీనర్ ఎల్. గౌరీమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్స్ కౌన్సిలింగ్ లో కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐ.టి.ఐ లలో చేరదలచిన అభ్యర్థులు ఆయా మెరిట్ నెంబర్ ప్రకారం ఈ క్రింది తేది లలో మీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావలెనని సదరు ప్రకటనలో తెలియజేసినారు. ప్రభుత్వ ఐ.టి.ఐ లో అడ్మిషన్ పొందిన అభ్యర్థులలో యస్.సి., యస్.టి., మినహా మిగిలిన కేటగిరీ అభ్యర్థులు రూ. 60/- కాషన్ డిపాజిట్ చెల్లించ వలయును, ప్రైవేటు ఐ.టి.ఐల లో చేరగోరు అభ్యర్థులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించవలయును. మెరిట్ నెంబర్ కొరకు కె.బి.ఆర్. ప్రభుత్వ ఐ.టి.ఐ. గుడివాడ నందు గల హెల్ప్ డెస్క్ లో సంప్రదించవలెనని పేర్కొన్నారు. ఇతర వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 08674295953, 9985162555, 8297574757, 8555952320 మీ యొక్క మెరిట్ నెంబర్ ని అనుసరించి ఆయా తేది ల యందు కౌన్సిలింగ్ కు హాజరు కావలెనని తెలిపారు. కౌన్సిలింగ్ కు హాజరు అగు అభ్యర్థులు, సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకున్న వారు సంబంధిత ధ్రువీకరణ పత్రము తో పాటు, 10వ తరగతి మార్కుల జాబితా, టి.సి, కుల ధృవీకరణ పత్రము, ఆర్థికంగా బలహీనమైన విభాగం (ఈడబ్ల్యుఎస్), ఆధార్ కార్డు మరియు స్టడీ సర్టిఫికేట్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కౌన్సిలింగ్ కు హాజరు కావలెను. ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని రాని వారు కౌన్సిలింగ్ కు అర్హులుకారని స్పష్టం చేశారు.

# హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ప్రభుత్వ వసతి గృహాల అధికారులతో వెనిగండ్ల రాము రివ్యూ సమావేశం..
- హాస్టళ్ళ మరమ్మత్తులకు లక్షన్నర విరాళం ప్రకటించిన మాజీ చైర్మన్ యలవర్తి..



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ.. బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గురవమ్మ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటకృష్ణ వసతి గృహాల వివరాలను ఎమ్మెల్యే రాముకు తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహాల సమస్యలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. విద్యార్థులకు మెనూ ఏ విధంగా అందిస్తున్నారని ఎమ్మెల్యే రాము ప్రశ్నించగా.. ప్రభుత్వ మెనూ చార్ట్ ప్రకారంగానే అందిస్తున్నామని.. కానీ ఒక్కో విద్యార్థికి నెలకు 16వందలు మాత్రమే కేటాయించడంతో ఇబ్బందిగా ఉంటుందని వార్డెన్లు చెప్పగ.. త్వరలో మెనూ చార్జీలు పెరిగేలా జీవో వస్తుందని కేవలం కొద్ది రోజులు మాత్రమే ఈ ఇబ్బందులు ఉంటాయని అధికారులకు ఎమ్మెల్యే రాము తెలిపారు. వసతి గృహాల్లో కనీసం బాత్రూంలలోని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించేందుకు నిధులు రావడం లేదని వార్డెన్లు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. రివ్యూ సమావేశంలో పాల్గొన్న మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తక్షణమే స్పందించి గుడివాడలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చిన్నపాటి మరమత్తులకు అవసరమైన లక్షన్నర సొంత నిధులను అందిస్తానని ప్రకటించారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా దాతల సహకారంతో చిన్నపాటి సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని వసతి గృహాల్లోని సమస్యల పరిష్కారానికి అంచనాలు రూపొందిస్తే.. సంబంధిత శాఖల నుండి నిధులు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల వార్డెన్లు.. పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేమ్స్ మృతి గుడివాడ జనసేన పార్టీకి తీరని లోటు

- జనసేన గుడివాడ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్



**గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** మంగళ వారం ఉదయం జనసేన పార్టీ సీని యర్ నాయకులు మాను పాటి జేమ్స్ గుంటూరు ఆసుపత్రిలో స్వర్గస్తులైనారు. ఈ క్రమంలో బుధవారం ఉద యం జనసేన పార్టీ కార్యాల యం నందు బూరగడ్డ శ్రీకాంత్ (ఇంచార్జి) ఆధ్వర్యంలో సంతాప సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ జేమ్స్ భవన నిర్మాణ కార్మికుల నాయకుడుగా కార్మికులకు అండగా ఉండి ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం చేసే వారని, ఆయన లేకపోవటం చాలా బాధాకరం అని అన్నారు. జన సేన పార్టీలో అన్ని కార్యక్రమాలుకు పాల్గొని తను చనిపోయే వరకు ఎన్నికలలో కూడా ఎంతో బాధ్యతగా పాల్గొని ఈరోజు మన ముందు లేకపోవటం జనసేన పార్టీ ఒక మంచి నాయకుడుని కోల్పోవటం చాలా బాధాకరం. జనసేన పార్టీ తరఫున వారికి ఘనమైన నివాళులర్పిస్తూ.. వారి కుటుంబాన్ని కూడా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, దుర్గారావు, సుంకర వెంకట్, గడ్డం శీను, వైయస్సార్, నరసయ్య, భాను, సాయి న నాని, నవీన్, పూర్ణ, వినోద్, విశ్వేశ్వరరావు, పవన్ మరియు వీర మహిళలు నల్లి భవాని, దుర్గ పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188